సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 21 నవంబర్ 2023 : పేజీలు 18

# పెద్ద అంబర్‌పేట్ వరకు మెట్రో

- ఎల్బీనగర్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం
- ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్న సుధీర్‌రెడ్డి
- సుమారు 42 కాలనీల్లో 118 జీవో తీసుకువచ్చాం
- వరదల ముప్పనకు నాలాల నిర్మాణం చేశాం
- అందుకోసం నియోజకవర్గంలో రూ.200 కోట్లు ఖర్చు చేశాం
- గడ్డి అన్నారం పండ్ల మార్కెట్‌ను తరలించి 1000 పడకల దవాఖానను నిర్మిస్తున్నాం
- ప్రతి డివిజన్‌లో బస్తీ దవాఖానలు తీసుకువచ్చాం
- ఎల్బీనగర్ మన్సూరాబాద్ డివిజన్‌లో మంత్రి కేటీఆర్ రోడ్ షో



హయత్ నగర్, మేజర్ న్యూస్: హైదరాబాద్ మహానగరంలోని మెట్రోను శివారు ప్రాంతంలోని పెద్ద అంబర్పేట్ వరకు పెంచుతామని, ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని ఐటీ, మున్సిపల్ శాఖల మంత్రి కల్వకుంట్ల రామారావు అన్నారు. సోమవారం రాత్ర ఆయన ఎల్బీనగర్ నియోజకవర్గంలోని మన్సూరాబాద్ డివిజన్ లో స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డితో కలిసి రోడ్డు షో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. స్థానికులు, పార్టీ నాయకులు,

మిగతా 2లో

### జనసేన జెండా

# ఎగరడం ఖాయం

- బిఆర్ఎస్, కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి
- బిజెపి బలపరిచిన జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి గడ్డపై జనసేన జెండా ఎగరడం ఖాయమని కూకట్ పల్లి నియోజకవర్గం బిజెపి బలపరిచిన జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ నాల్గవ ఫేస్ శ్రీ సిద్ధి వినాయక భ్రమరాంబికా మల్లిఖా ర్జున స్వామి దేవస్థానము లో ప్రత్యేక పూజలు

మిగతా 2లో

# అడ్డగుట్టను ఆదర్శ ప్రాంతంగా తీర్చిదిద్దాం

- తీగుల్ల పద్మారావు గౌడ్
- పాదయాత్రలో ఘన స్వాగతం పలికిన ప్రజలు



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ ను జంటనగరాల్లోని అభివృద్ధిలో అగ్ర కేంద్రంగా, అడ్డగుట్టను అభివృ ఎద్ధికి చేరునామగా తీర్చిదిద్దిన ఘనత తమదేనని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. అడ్డగుట్ట లోని వివిధ బస్తీలో పద్మారావు గౌడ్ తన ఎన్నికల ప్రచారాన్ని స్థానిక కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్ తో కలిసి సోమవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవ ర్గంలో కనీ వినీ ఎరుగని రీతిలో అభివృఎద్ధి పనులను చేపట్టామని, అభివృఎద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో తమదే అగ్ర స్థానమని డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మా రావు గౌడ్ అన్నారు. స్థానికుల అభిమ తాలకు అనుగుణంగా అడ్డగుట్టలో అన్ని సదుపాయాలను కల్పించేందుకు తాము ప్రత్యేక చొరవ తీసుకుంటున్నా మని పద్మారావు గౌడ్ తెలిపారు.

మిగతా 2లో

### కాంగ్రెస్ అధికారంలోకొస్తేనే

# అభివృద్ధి సాధ్యమవుతుంది

## కొలన్ హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ అధికారంలోకొస్తేనే అభివృఎద్ధి సాధ్యమవుతుందని, ఈ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృఎషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని నీతివంతమైన పాలన అందిస్తుందని, ప్రజలంతా హస్తం గుర్తుపై ఓటు వేసి తనని గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 డివిజన్

మిగతా 2లో

# పెద్ద అంబర్‌పేట్ వరకు మెట్రో

● వలస వాసులను కడుపులో పెట్టుకుని చూసుకుంటున్నాం ● బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి మద్దతుగా ప్రచారం

● పదేండ్లుగా హైదరాబాద్ ప్రశాంతంగా ఉన్నది ● ప్రజాసంక్షేమానికి కేసీఆర్ మ్యానిఫెస్టో



**మొదటి పేజీ తరువాయి :** శ్రేణులు, పెద్ద ఎత్తున తరలి రావడంతో గులాబీ జాతరగా మారింది. ఈసందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రజా సంక్షేమానికి కృాఎషి చేస్తున్నాడని కొనియాడారు. గడిచిన ఐదేండ్ల కాలంలో ఆయన ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఎల్బీనగర్ నియోజకవర్గంలోని సుమారు 42 కాలనీల్లో 118 జీవో తీసుకువచ్చి, కొన్ని వేల కుటుంబాలకు ఉపశమనం కల్పించారన్నారు. ఈ మధ్య కాలంలో హైదరాబాద్లో వచ్చిన భారీ వరదలకు ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలు ఇబ్బందులు పడ్డారని, అలాంటి సమస్యలు వునరావృాఎతం కాకుండా సుమారు రూ.200 కోట్లు ఖర్చు చేసి నాలాల నిర్మాణాలు పకడ్బందీగా చేపట్టామన్నారు. అంతేకాకుండా గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ తరలించి, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా 1000 పడకల దవాఖానను నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి డివిజన్ లో బస్తీ దవాఖానలు తీసుకవచ్చామని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రజలను కడువులో పెట్టుకొని చూసుకుంటున్నామన్నారు. గత పదేండ్లుగా హైదరాబాద్ కుల, మత బేధాలు, కొట్లాటలు లేకుండా ప్రశాంతంగా ఉన్నదన్నారు. టీఎస్ పీఎస్సీని ప్రక్షాళన చేస్తామని, వచ్చే ఏడాది పెద్ద ఎత్తున నోటిఫికేషన్ వేస్తామని చెప్పారు. పట్టణ శివారులోని ఔటర్ రింగ్ రోడ్డు పెద్ద అంబర్ పేట్ వరకు మెట్రో ట్రైన్ను పెంచుతామని, ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని సర్వాంగ సుందరంగా మార్చుకుందామని పిలువునిచ్చారు. ప్రజా సంక్షేమాన్ని దృాఎష్టితో పెట్టుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ మ్యానిఫెస్టోను తీసుకువచ్చారని, ఇందులో ప్రతి ఒక్కరికీ పథకాలను అందించేలా చూస్తున్నా మన్నారు. ప్రజా సంక్షేమ పాలన కొనసాగాలంటే బీఆర్ ఎస్ పార్టీని గెలిపించుకో వాల్సిన అవసరం ఉన్నదన్నారు. బీఆర్ ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి సుధీర్ రెడ్డిని మళ్లీ ఒకసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ సీనియర్ నాయకుడు ముద్దగోని రామ్మోహన్ గౌడ్, మన్సూరాబాద్, హయత్ నగర్ డివిజన్ల ఇన్చార్జులు జక్కిడి మల్లారెడ్డి, చెన్నగోని శ్రీధర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, యువనాయకుడు జక్కిడి రఘువీర్ రెడ్డి, హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్ రెడ్డి, కార్యదర్శి యానాల కృాఎష్ణారెడ్డి, సీనియర్ నాయకులు స్కైలాబ్, మల్లేశ్, భాస్కర్ సాగర్, మహిళా నాయకురాలు సింగిరెడ్డి మల్లీశ్వరీ, అంజలి గౌడ్, యాదమ్మ, నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకొస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుంది

**మొదటి పేజీ తరువాయి :** గాంధీ నగర్ లోని వెంకట్రామిరెడ్డి నగర్ కి చెందిన మెయిన్ భాయ్ ఆధ్వర్యంలో యూసుఫ్ భాయ్, మహమ్మద్ లడ్డు, సద్దాం, రషీన్, అమీర్, ఆమన్ తో పాటు 200 మంది యువకులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో మీ సమస్యలు అన్నింటినీ తాను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో వారు హన్మంత్ రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ★కొంపల్లి సుభిషి గౌతమి అపార్ట్మెంట్స్ మద్దతు★ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి సుభిషి గౌతమి అపార్ట్మెంట్స్ వారి విజ్ఞప్తి మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి సందర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో మీ సమస్యలు అన్నింటినీ తాను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కొలన్ హన్మంత్ రెడ్డికి వారి సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి జోష్నా శివా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జనసేన జెండా ఎగరడం ఖాయం

**మొదటి పేజీ తరువాయి :** బిజెపి బలపరిచిన జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ నిర్వహించి పాదయాత్ర ప్రారంభించారు. కెపిహెచ్బి కాలనీ ఎన్నికల ప్రచారంలో భాగంగా డివిజన్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు హరతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. యల్.ఐ.జి పార్క్,15వ ఫేస్, ఆర్. టి. ఓ ఆఫీస్ మీదగా ఏడవ ఫేస్ బాస్కెట్ బాల్ గ్రౌండ్ వరకు పాదయాత్రను కొనసాగించారు. ఇంటింటికి జనసేన, బిజెపి సిద్ధాంతాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో అన్ని వర్గాల ఓటర్లను కలువుకొని పోతూ జనసేన, బిజెపి ఉమ్మడి పార్టీలకు ఒక అవకాశం కలిపించాలని కోరారు. బిజెపి బలపరిచిన జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా ఈసారి నేను మీ ముందుకు వస్తున్నాను ఆశీర్వదించాలని కోరారు. కూకట్ పల్లి నియోజకవర్గం ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, తప్పకుండా విజయం మనదేనని తెలిపారు. మీ అమూల్యమైన ఓటును గాజు గ్లాసు గుర్తు మీద వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ భారీ ర్యాలీతో జన సందోహం మధ్య కార్యకర్తలు నినాదాలతో పాదయాత్ర కొనసాగించారు. ఈ



కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అర్బన్ అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.సూర్య ప్రకాష్ రావు, కెపిహెచ్బి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, డివిజన్ అధ్యక్షులు గంధం రాజు, షాజహాన్, కొల్లా శంకర్, డివిజన్ నాయకులు ,మహిళా నాయకులు, జనసేన నాయకులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు. ★ఫతే నగర్లో చట్ పూజలో పాల్గొన్న జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్★కూకట్ నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ శివాలయంలో ఫతేనగర్ మాజీ కార్పొరేటర్ కృాఎష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఛట్ పూజ కార్యక్రమంలో బిజెపి, జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి ఉమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీరందరు కలిసి మీ అమూల్యమైన ఓటును గాజు గ్లాసు గుర్తు మీద వేసి నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. మనదేశం లో బీహార్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల వారు జరువుకునే పండుగ నాలుగు రోజులు ఛట్ పూజ అత్యంత నిష్టగా ఆచరిస్తానన్నారు ఈ కార్యక్రమంలో సహదేవ్, అనిల్, రమేష్, సురేష్, కమిటీ సభ్యులు, బిజెపి నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగుట్టను ఆదర్శ ప్రాంతంగా తీర్చిదిద్దాం

**మొదటి పేజీ తరువాయి :** అడ్డగుట్ట ప్రజల చిరకాల స్వప్నం నేరవేర్చేలా ఇటీవల రూ.72 కోట్లతో తుకారాం గేటు ఆర్ యు బీ నిర్మించామని, వారి ప్రయోజనార్థమై రూ.13 కోట్ల ఖర్చుతో ఆసుపత్రి ని నిర్మిస్తున్నామని తెలిపారు. సితాఫలమండీ ప్రభుత్వ స్కూల్ లో కొత్త జూనియర్, డిగ్రీ కాలేజీల ను తామే నెలకొల్పామని, వాటికీ కొత్త భవనాలను నిర్మించే బాధ్యతను కుడా తామే చేపట్టి ముఖ్యమంత్రి గారి నుంచి రూ.30 కోట్ల మేరకు ప్రత్యేక నిధులను సాధించామని తెలిపారు. అదే విధంగా కుట్టి వెల్లోడి ప్రభుత్వ ఆసుపత్రికి రూ.12 కోట్ల మేరకు నిధులను సమకూర్చి కొత్త భవనాలను నిర్మిస్తున్నామని వివరించారు. సితాఫలమండీ ప్రజల అవసరాలను గుర్తించి ఆయా సదుపాయాలను కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అడ్డగుట్ట బీ సెక్షన్, డీ సెక్షన్, వడ్డెర బస్తీ, రియో పాయింట్, తుకారం గేటు, తదితర ప్రాంతాల్లో పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా పర్యటించి ఓటర్లను కలుసుకున్నారు. వివిధ ప్రదేశాల్లో స్థానికులు పద్మారావు గౌడ్ కు ఘన స్వాగతం పలికారు. డివిజన్ పరిధిలో ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో అడ్డగుట్ట నాయకులు, కార్యకర్తలు పద్మారావు తో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పద్మారావు గౌడ్ నిర్వహించిన పర్యటనలో పలువురు ఇతర పార్టీ ల నేతలు కూడా పాల్గొని ఆయనకు మద్దతు తెలపడంతో పాటు బీ ఆర్ ఎస్ లో చేరారు. అడ్డగుట్ట టీ డీ పీ సీనియర్ నేత గణేష్ దంపతులు, అనుచరులు పద్మారావు గౌడ్ సమక్షంలో బీ ఆర్ ఎస్ లో చేరారు. వారికి ఖండువాలు కప్పి స్వాగతం పలికారు.

## ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించండి

**సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోటా నీలిమ**



సనత్ నగర్,మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బేగంపేట్ లో పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నీలిమకి ప్రజలు, పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోట నీలిమ మాట్లాడుతు.. రాజ్యంలో మొత్తం రౌడీ ఇజం నడుస్తుందని అన్నారు. తను సనత్ నగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తుంటే, తాను లోకాల్ కాదని వుకార్లు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఆరోపణలు అన్ని అవస్తవాలని కోట నీలిమ పేర్కొన్నారు. గత 50 ఏళ్ల గా కాంగ్రెస్ పార్టీ తోనే ఉన్న మా కుటుంబాన్ని నాన్ లోకల్ అని ప్రచారం చేస్తున్న గుండాలకి కోట నిలిమ సవాల్ విసిరారు. ఎన్నికల్లో గెలవాలంటే అభివృాఎద్ధి చేయాలి కానీ ఇలాంటి అసత్య ఆరోపణలు కాదని అన్నారు. ఇలాంటి రూమర్స్ అన్నిటికి అడ్డుకట్ట వేయాలంటే తెలంగాణలో కాంగ్రెస్ రావాలని ఆమె పేర్కొన్నారు. . 30వ తేదిన జనగనున్న ఎన్నకల్లో తప్పకుండా విజయం సాధిస్తామని. .. తనకు ఒక్క అవకాశం ఇస్తే అవినీతి రహిత పాలన అందిస్తూ.. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూసుకుంటానని హామీ ఇచ్చారు. గత తొమ్మిది సంవత్సరాల అహంకారవూరిత పాలనకు ముగింపు పలకాల్సిన అవసరం వచ్చిందని పిలువునిచ్చారు .

## బీజేపీతోనే ప్రజా సంక్షేమ పాలన

**- జీహెచ్ ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి**



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్లో బిజెపినీ గెలిపిస్తే పైరవీలు, దోపిడీలు, కబ్జాలు, రౌడీయిజం, వర్గపోర్లు ఏమీ ఉండవని, ప్రజా సంక్షేమ పాలననే కొనసాగితుందని జీహెచ్ ఎంసీ డివ్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా డివిజన్ పరిధిలోని సహారా ఎస్టేట్స్, కాస్మోపాలిటన్ కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎల్బీనగర్లో అధికార బీఆర్ ఎస్ పార్టీ గ్రూప్ రాజకీయాల ప్రోత్సాహం, దోపిడీ దౌర్జన్యాలకు పెద్దపీట వేస్తున్నదని, ఆ పార్టీని తరిమి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి 4వ నెంబర్, కమలం వువ్వుకు గుర్తుకు ఓటు వేసి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. అనంతరం బీజేపీలో సహార స్టేట్స్ కాలనీకి చెందిన పలువురు మహిళలు పార్టీలో చేరారు. వారికి కార్పొరేటర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీ వాసులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్‌లో విజయఢంకా మోగిస్తాం

▶▶ సెక్యులర్ పార్టీ బీఆర్ఎస్సే : స్టీఫెన్ సన్ ▶▶ క్రిస్టియన్లంతా గులాబీ వైపే : స్టీఫెన్ సన్ ▶▶ కంటోన్మెంట్ గడ్డ బీఆర్ఎస్ అడ్డా : స్టీఫెన్ సన్



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; క్రిస్టియన్ మైనార్టీలంతా సెక్యులర్ పార్టీ బీఆర్ఎస్ వైపే ఉన్నారని ఎమ్మెల్యే స్టీఫెన్ సన్ స్పష్టం చేశారు. క్రిస్టియన్లకు కాంగ్రెస్ చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. కేసీఆర్ వచ్చిన తర్వాత క్రిస్టియన్లకు అన్ని విధాల అండగా ఉంటున్నారని వెల్లడించారు. సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలు ప్రశాంతంగా ఉన్నాయని... ఇతర పార్టీలు తమకు అవసరం లేదని తేల్చిచెప్పారు. రాష్ట్రంలో కేసీఆర్... కంటోన్మెంట్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత గెలిచి తీరుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు కంటోన్మెంట్ లోని కేజేఆర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన క్రిస్టియన్ల ఆత్మీయ సమావేశంలో స్టీఫెన్ సన్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్యనందిత తో పాటు ఎమ్మెల్సీ ప్రభాకర్ రావు, బెవరేజెస్ కార్పొరేషన్ ఛైర్మన్ గజ్జెల నాగేశ్, బోర్డు మాజీ సభ్యులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, పాండు యాదవ్, సీనియర్ నాయకులు ఎంఎన్ శ్రీనివాస్, దేవేందర్, టీఎన్ శ్రీనివాస్, నర్సింహ ముదిరాజ్, ఖదీరవన్ తదితరులు పాల్గొన్నారు. అటు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత మాట్లాడుతూ.. అన్ని వర్గాలు కేసీఆర్ పాలననే కోరుకుంటున్నాయని చెప్పారు. క్రిస్టియన్ సమాజమంతా తనకు ముక్త కంఠంతో మద్దతు పలకడం మరిచిపోలేనన్నారు. అందరూ నిండు మనసుతో తనను దీవించి, భారీ మెజార్టీతో గెలిపించాలని లాస్యనందిత కోరారు. మరోవైపు ఎమ్మెల్సీ ప్రభాకర్ రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితను ... సొంత బిడ్డలా భావించి గెలిపించాలని కోరారు. అన్ని పార్టీలు తిరిగొచ్చిన బీజేపీ అభ్యర్థికి డిపాజిట్ కూడా రాకుండా ఓడించాలని పిలుపునిచ్చారు.

# సత్యం శ్రీరంగం మా... మజాకా...

**-టిఆర్ఎస్ లో చేరిన మహిళా నాయకురాలిని తిరిగి కాంగ్రెస్‌లో చేర్పించిన లీడర్ -రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే కూకట్ పల్లిలో గెలుపొందేది కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్‌యే**

**-నియోజకవర్గ ఎన్నికల కోఆర్డినేటర్ సత్యం శ్రీరంగం**



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ఎన్నికల సందర్భంగా ఇటు నాయ కులు అటు అటు నాయ కులు ఇటు అన్న విధంగా నాయకులు మారుతున్న పరిస్థితి. అయితే ప్రతిపక్ష పార్టీల నాయకులు అధి కార పక్షంలో చేరుతారు. కానీ అధికారపక్షంలో చేరిన మహిళ నాయ కురాలిని తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేర్పించిన నాయకుడు సత్యం శ్రీరంగం. వివరాల్లోకి వెళితే కూకట్ పల్లి డివిజన్ లో భారత రాష్ట్ర సమితి పార్టీ నుండి సుమారు 50 మంది డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ కూకట్ పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ సత్యం శ్రీరంగం సమక్షంలో మహిళా లీడర్ కృష్ణవేణి తరువున సుమారు 50 మందికి కాంగ్రెస్ కండువా కప్పి స్వాగతించారు. కాంగ్రెస్ పార్టీని కంటికి రెప్పలా కాపాడుతూ ఇతర పార్టీలో చేరిన వారిని కాంగ్రెస్ లో చేర్పించేందుకు విశేషంగా కృషి చేస్తున్న టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణలో జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని త్వరలో మంచి రోజులు రాబోతున్నాయని, ప్రజలు అంత కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. కూకట్పల్లి నియోజకవర్గంలో సైతం కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్ భారీ ఆదిత్యంతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నుండి వెళ్లి భవిష్యత్తు పాడు చేసుకోవద్దని ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం కాంగ్రెస్ శ్రేణులకు తెలిపారు.

# కెసిఆర్ కుటుంబ పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదు..

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్

కూకట్ పల్లి మేజర్ న్యూస్, సీఎం కేసీఆర్ కుటుంబ పనుల్లో ప్రజలకు చేసింది ఏమీ లేదని నిధులు నియామకాలు పేరిట రాష్ట్రాన్ని దోచుకున్నారని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ అన్నారు. మూసాపేట్ డివిజన్ అభిబ్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం స్థానిక కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్, నియోజకవర్గం కోర్డినేటర్ డాక్టర్ సత్యం శ్రీరంగం లు కలిసి ప్రారంభించారు. మూసాపేట్, ఫతే నగర్ డివిజన్ కాలనీలలో పాదయాత్ర చేస్తూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆరు గ్యారంటీ ల పథకాలను వివరించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ స్థానిక నాయకులపై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారని అన్నారు. పెన్షన్ ఇవ్వడం లేదు అని, ఇండ్లు ఏ పథకం కూడా మాకు అందట్లేదు ప్రజలంటున్నారని తెలిపారు. మా ఓట్ల తో గెలిచి గద్దెకి కూర్చోని మమ్ములను మా బాధలను వినే నాధుడు లేడని బండి రమేష్ కు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రజలను మోసం చేసి ఎన్ని రోజులు గద్దెమీద కూర్చుంటారని అన్నారు. టిఆర్ఎస్ నాయకులు ఖాళీ భూముల వేటలో ఉండి కబ్జాలు లకు ప్రణాళిక



వేసుకుంటున్నారానీ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారులకు ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలు ఆర్టీసీ బస్సు లో ఉచితంగా ప్రయాణం అమలు చేస్తుందని తెలిపారు. నేను మరో పిజెఆర్ అను అవుతాను అని అన్నారు. నా రాజకీయ ఆలోచన ప్రస్తావన పిజెఆర్ తోనే మొదలయిందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పూత్ , రమేష్, నర్సింహా మహిళా అధ్యక్షులు భారతమ్మ, రమాదేవి కనకయ్య శ్రీనివాస్, చారీ తదితరులు పాల్గొన్నారు

# మార్పు కోసం బిజెపికి ఓటెయ్యండి..

**-భారీగా రోడ్ షో నిర్వహించిన బిజెపి పార్టీ అభ్యర్థి రవికుమార్ యాదవ్**

**-శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే -అభ్యర్థి రవికుమార్ యాదవ్‌ను గెలిపించండి- మాజీ శాసనసభ్యులు భిక్షపతి యాదవ్**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ , శేరిలింగంపల్లి నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ అన్నారు. నియోజకవర్గం వివేకానంద నగర్ కమాన్ నుండి వేలాదిమంది కార్యకర్తలు, యువకులు మహిళల మంగళహారతులతో మొదలైన భారీ రోడ్ షో ఆల్విన్ కాలనీ డివిజన్, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ జలకన్య హోటల్, పాపిరెడ్డి నగర్, రిక్షపుల్లర్స్ కాలనీ, వెంకటేశ్వర నగర్, రామకృష్ణ నగర్, మాధవరం కాలనీ, జలకన్య హోటల్ వరకు రోడ్ షో నిర్వహించారు .రోడ్ షోలో అడుగడుగునా బస్తీ వాసులు మహిళలు మంగళ హారతులతో బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్ యాదవ్ కి నీరాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలందరూ 30వ తేదీన జరిగే పోలింగ్ కేంద్రానికి వచ్చి బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి రవికుమార్ యాదవ్ కు చెందిన పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు, మహిళా మోర్చా, ఓబీసీ మోర్చా, యువ మోర్చా, మొదలగు వారు పాల్గొన్నారు

# బీజేపీలో చేరిన గచ్చిబౌలి డివిజన్ బీఆర్ఎస్ నాయకులు

**పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్ యాదవ్**



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బిజెపికి ఓటేసి అభివృద్ధికి పట్టం కట్టాలని ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్ యాదవ్ అన్నారు.సోమవారం గచ్చిబౌలి డివిజన్ పరిధలోని లోని గోపనపల్లి తండా బీఅర్ఎస్ పార్టీ నాయకులు.కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, పండు నాయక్,శ్యామ్ రాథోడ్,మధన్ నాయక్,శంకర్,రాజు నాయక్ ,రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్ ఆధ్వర్యంలో రవికుమార్ సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు.వారికి ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్ యాదవ్ పార్టీ కండువా కప్పి బీజేపీ లోకి ఆహ్వానించారు.ప్రతి కార్యకర్త బీజేపీ గెలుపుకోసం కృషి చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, సీనియర్ రాణి,శ్రీరాములు, ప్రసాద్ ప్రసాద్, అరుణ్ గౌడ్, రంగస్వామి, దుర్గరామ్, చిన్న, వెంకటేష్ గోవర్ధన్, నరేందర్ పాల్గొన్నారు.

# ముషీరాబాద్ బీజేపీ అభ్యర్థి పూసరాజు ఇంటింటి ప్రచారం..



ముషీరాబాద్,మేజర్ న్యూస్ :ముషీరాబాద్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి పూసరాజు ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది. అన్నిడివిజన్లలో నేతలు ఇంటింటి ప్రచారం చేస్తున్నారు.బీజేపీ కార్పొరేటర్లు పూసరాజు గెలుపుకు కలిసికట్టుగా వచ్చి ప్రతి బస్తీలో ప్రచారం చేస్తున్నారు. కార్పొరేటర పావనీ వినయ్‌కుమార్, రాంనగర్ కార్పొరేటర రవిచారి ,కవాడిగూడ కార్పొరేటర రచనశ్రీ తో పాటు బీజేపీనేతలు ర్యాలీల్లో ,పాదయాత్రల్లో పాల్గొంటున్నారు. ప్రచార రథాలు విస్తృతంగా గల్లీగల్లీ తిరుగుతున్నాయి.కళాకారులు తమప్రదర్శనలతో బీజేపీని గెలిపించాలని కోరుతున్నారు.బీజేపీ అభ్యర్థి పూసరాజు గెలుపు కోసం మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేందర్ ఫెడ్నేవిస్ ముషీరాబాద్ నియోజకవర్గంలో మంగళవారం (నేడు)ఉ. 10గంటల నుండి దోమలగూడ ఏవీ కాలేజీ నుండి ప్రచారం చేయనున్నారు. కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ఎంపీ డా.కే.లక్ష్మణ్, బీజేవైఎం,బీజేపీ కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొంటారని బీజేపీ అభ్యర్థి పూసరాజు పేర్కొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE V ADDITIONAL DISTRICT JUDGE RANGA REDDY DISTRICT AT: L.B. NAGAR**

A.S. NO. 53 OF 2009

BETWEEN:

Mallam Yadagiri and others ...Appellants

A N D

N. Dhari Reddy and others ...Respondents

To

Respondent No. 12: T. Srinivas Reddy W/o. Late Sathi Reddy, aged 37 Years, Occ: Business R/o. Seetharampet Village, Ibrahimpatnam Mandal, Ranga Reddy District.

Respondent No. 13: T. Goverdhan Reddy S/o. Late Sathi Reddy, Aged 35 Years, occ: Business R/o. Seetharampet Village, Ibrahimpatnam Mandal, Ranga Reddy District.

Please take, Notices in the above case, the Hon'ble V Additional District Judge, Ranga Reddy District at L.B. Nagar ordered publication against Respondents No. 12 and 13. The above Respondents were issued Notices through Court and R.P., but not served, therefore this court ordered to substitute the services in the News Paper against these Respondents. Now the matter stands posted on 24-11-2023 at 10.30 A.M. for your appearance either in person or through advocate, failing which the matter would be decided as per law.

(BY ORDER OF THE COURT)

**SRI. V. KUMAR PUROHIT**
**SRI. DANDU PRABHU**
ADVOCATES.,
Off:Flat No. 403, 4th Floor, Konark Towers, Dilsukhnagar, Hyderabad, Cell: 9246161911, 7013210013

# లింగోజిగూడ డివిజన్‌లో అధికార పార్టీకి షాక్

## కారును వీడి హస్తం చెంతకు మాజీ కౌన్సిలర్ శాలిని



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : ఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్ సౌభాగ్యపురం లో మాజీ కౌన్సిలర్ మల్లారవు శాలిని కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.కండువా కప్పి ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గంలో తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని మోసం చేసి పార్టీ మారిన 12 మంది ముఠాకి నాయకుడైన ఎల్బీనగర్ ఎమ్మెల్యేని ఓడించాలనే లక్ష్యంతో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఒక నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ పార్టీ నాపై పెట్టిన బాధ్యత నెరవేర్చడంతోపాటు, ఎల్బీనగర్ మట్టిపై పుట్టిన నాకు , మాతృభూమికి సేవ చేసే అవకాశం లభించింది.సిపిఐ తెలంగాణ జన సమితి తోపాటు ప్రజల మద్దతు కాంగ్రెస్ పార్టీకి ఉంది. కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేయడం కాకుండా, పార్టీ నాయకులపై దాడులు చేయడం ఆయనకు పరిపాటిగా మారింది. తన కింద నాయకులను ఎదగనీయకుండా చూసే మనస్తత్వం అతనిది అన్నారు. రామ్మోహన్ గౌడ్ సుధీర్ రెడ్డి ఇరువురు తిట్టుకోని తిట్టు లేదన్నారు. వారిద్దరిది బొంత పురుగుల స్నేహం అన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి మల్లారవు శాలిని ని సాదరంగా ఆహ్వానిస్తున్నాం అన్నారు. నియోజకవర్గ ఇన్చార్జ్ మల్రెడ్డి రామిరెడ్డి మాట్లాడుతూ శాలిని కి టికెట్ అడ్డుకోవడమే కాకుండా, కోఆప్షన్ సభ్యులు కాకుండా ఆపాలని విశ్వ ప్రయత్నం చేశారు. ఇలాంటి సుధీర్ రెడ్డిని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఓడించాలి అన్నారు. శాలిని మాట్లాడుతూ ......నేను బిఆర్ఎస్ పార్టీ నుండి తిరిగి కాంగ్రెస్ గూటికి చేరడానికి ముఖ్య కారణం ఆ పార్టీ వాళ్లు కేవలం వారి స్వలభం కోసం మాత్రమే పనిచేస్తున్నారు. ప్రజాసేవ ముసుగులో ఉండి అరాచకాలకు పాల్పడుతున్నారు. రామ్మోహన్ గౌడ్ ,సుధీర్ రెడ్డి ఇద్దరి దౌర్జన్యాల మధ్య ఇమడలేక బయటకు వచ్చినన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాకు ఏనాడు అండగా లేదు. సుధీర్ రెడ్డి ఎవరిని ఎదగనివ్వడు. చదువుకున్న వ్యక్తి బీసీ బిడ్డ అందర్నీ కలుపుకుపోయే వ్యక్తి అయిన మధుయాష్కి గౌడ్ కి పూర్తి సహకారం అందిస్తానన్నారు. నా ఆత్మగౌరవం కోసం పార్టీలోకి చేరుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి , ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి , శ్రీను, యోగేశ్వర్ రెడ్డి, సిపిఐ శేఖర్ రెడ్డి , జైపాల్ రెడ్డి ,కాజా, సుజాత, షఫీ గార్లతో పాటు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వృద్ధులు, వికలాంగులు ఓటు సద్వినియోగం చేసుకోవాలి: పంకజ



ఎల్ బి నగర్,మేజర్ న్యూస్; వృద్ధులు, వికలాంగులు తమ అమూల్యమైన ఓటును సద్వినియోగం చేసుకోవాలని ఎల్బీనగర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పంకజ సూచించారు. శాసనసభ ఎన్నికల నేపథ్యంలో 80 సంవత్సరాలు దాటిన వృద్దులు, వికలాంగులు ఓటు హక్కు వినియోగించుకోడానికి ఫామ్ 12డి సమర్పించిన వారికి హోం ఓటింగ్ ఈనెల 20, 21వ తేదీలలో నిర్వహిస్తున్నమని తెలిపారు. రెండు రోజులపాటు ఉదయం 8గంటలకు ప్రారంభం అవుతుందని వృద్ధులు వికలాంగులు తమ ఓటు హక్కును ఫామ్ 12డి సమర్పించిన వారికి హోం ఓటింగ్ ప్రక్రియ గురించి సరూర్ నగర్ ఇన్ డోర్ స్టేడియంలో 21 బృందాల సభ్యులతో రిటర్నింగ్ అధికారి పంకజ సోమవారం సంక్ష సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఈఆర్వో రవీందర్ కుమార్, ఆర్ ఓ సునీత, నోడల్ అధికారి డి.రణజిత్, డిటి నరేష్ కుమార్, సెక్టోరల్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లు, పోలీస్ అధికారులు, వీడియో గ్రాఫ్లు, మైక్రో ఆబ్సర్వర్లు, ఎన్నికల సిబ్బంధి పాల్గొన్నారు.

# హస్తినాపురం డివిజన్‌లో టిఆర్ఎస్ విస్తృత ప్రచారం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: చేసిన అభివృద్ధి ప్రజల ముంగిట నిలిచిందని, ఆ అభివృద్ధి మరోసారి టిఆర్ఎస్ గెలుపుకు బాటలు వేస్తుందని ఎల్బీనగర్ టిఆర్ఎస్ ఇన్చార్జి ముద్ద గోని రామ్మోహన్ గౌడ్ అన్నారు. సోమవారం హస్తినాపురం డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు అందోజు సత్యం చారి ఆధ్వర్యంలో నిర్వహించిన టిఆర్ఎస్ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ కాలనీ, దాతు నగర్ కాలనీ , ఆఫీసర్స్ కాలనీ ,న్యూ దత్త నగర్ ,రోషన్ దావల , కదిరి , హెల్లాహల్ కాలనీ లలో ప్రచారం కొనసాగించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పద్మ శ్రీనివాస్ నాయక్ , టెంపుల్ డైరెక్టర్ నారగోని శ్రీనివాస యాదవ్ ,కంచర్ల శివారెడ్డి ,మహిళా అధ్యక్షురాలు ఆదిలక్ష్మి , కురుమ సంఘం అధ్యక్షులు బాల ఈశ్వర్, జయన్న, మాజీ టెంపుల్ డైరెక్టర్ గోపి అనిత , మాజీ వార్డ్ కమిటీ సభ్యులు సయ్యద్ పాషా , గోవర్ధన్ ,రాజ్ గౌడ్ , శ్రీను , సాయి యాదవ్, సీఎం చంద్రమౌళి , బి ఆర్ ఎస్ పార్టీలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే -మధు యాష్కి గౌడ్

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : చంపాపేట్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ పాదయాత్రలో పాల్గొన్నారు. ఐఓసి నాయకులు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రలో ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆరు గ్యారంటీలను వివరించి 100 రోజుల్లో అమలు చేస్తామని అన్నారు.దారి పొడవునా పాదాచారులతో కరచాలనం చేస్తూ , ఆటో డ్రైవర్లను మాట్లాడిస్తు రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎల్బినగర్ లో నాకు మీ ఆశీర్వాదంతో ఒక్క అవకాశం ఇవ్వండని కోరారు.నియోజవర్గం ఇంచార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి, సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, డివిజనల్ ప్రెసిడెంట్ శ్రీపాల్ రెడ్డి , గోపాల్ ముదిరాజ్, ప్రవీణ్ గౌడ్ , పెంతయ్య గౌడ్ , లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఎల్బీనగర్‌లో గెలుపు దిశగా బిజెపి

## మార్పు కోరుకుంటున్న ఎల్బీనగర్ ప్రజలు

## చంపపేట్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: ఎల్బీనగర్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని,నియోజకవర్గంలో అధికార పార్టీకి ప్రత్యామ్నాయం బిజెపి పార్టీయేనని చంపాపేట్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో బైరామల్ గూడా ఓల్డ్ విలేజ్, ప్రగతి నగర్, సీతారాం నగర్, అంబేద్కర్ నగర్, సాయి నగర్, కాలనీ ప్రాంతంలో సోమవారం బిజెపి ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. గడప గడపకు కమలం గుర్తు పై ఓటు వేసి బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డి ని ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తున్నదని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ పాదయాత్రలో బిజెపి కి మద్దతుగా కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న చంపపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి ,బిజెపి బిజెపి సీనియర్ నాయకులు సద్ది సందీప్ రెడ్డి, శేఖర్ గౌడ్, నందు, రాఘవేందర్ గౌడ్, కృష్ణ, తిరుపతి, బాలకృష్ణ, లింగాల దశరథ్ గౌడ్, సుంకరి రమేష్ గౌడ్, శ్రీధర్ గౌడ్, విజయ్, వేణుగోపాల్, శ్రీకాంత్, శ్రవణ్, కోయిలకొండ సందీప్, ప్రమోద్ గౌడ్, వేణు గౌడ్, కార్తీక్, మనీష్, స్వామి గౌడ్, మల్లేష్ నాయకులు,కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంక్షేమ సంఘ ఆత్మీయ సమ్మేళనం



ఎల్ బి నగర్,మేజర్ న్యూస్: మున్నూరు కావు సంక్షేమ సంఘ దసరా, దీపావళి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీన ఎల్బీనగర్ చింతల కుంట లోని ప్రల్లవి గార్డెన్ లో ఆత్మీయ సమ్మేళనం ఉంటుంది అని మున్నూరు కావు సంక్షేమ సంఘము ఫౌండర్ ప్రెసిడెంట్ వులిపాటి త్రివేది, అధ్యక్షుడు తోట సుదేష్ కుమార్( రాజు) తెలిపారు. సోమవారం ఆర్కే పురం లోనీ ఖిల్లా మైసమ్మ దేవాల యం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి పొన్నం లక్ష్మయ్య, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి, టి డబ్లు అర్ డి సి చైర్మన్ ప్రకాష్, హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుట్టం పురుషోత్తం, సంఘం సలహా దారులు కోట్ల శ్రీనివాస్, మిద్దెల జితేందర్ లు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అనంతు, ట్రెజరీ అక్క రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ముషీరాబాద్..మేజర్ న్యూస్ : జర్నలిస్ట్ నరిజంగ్ రావు మృతి పట్ల మంత్రిశ్రజతి తలసాని శ్రీనివాస్ యాదవ్ సంతశ్చాపం తెలిపారు ముషీరాబాద్ అభివృద్ధి లో ఈ జర్నలిస్ట్ పాత్ర గొప్పది అన్నారు.........

# వనస్థలిపురం శ్రీ చైతన్యలో నాసా కిట్స్ పంపిణీ

● శ్రీచైతన్యలో క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్య ● శ్రీచైతన్యలో ఏ.జి.యం సతీష్, ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః శ్రీ చైతన్య వనస్థలిపురం శాఖలో శనివారం రోజు నాసా కిట్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ సైంటిస్ట్ అయిన డా. బి. నరసింహులు ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. మారుతున్న సాంకేతిక విధానాలకు అనుగుణంగా క్రమశిక్షణతో కూడిన విద్యను శ్రీ చైతన్య యాజమాన్యం అందిస్తుందని శ్రీ చైతన్య ఏ.జి.యం సతీష్ తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ నాసా కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని, శ్రీ చైతన్య విద్యార్థులు ప్రాజెక్టు రూపకల్పనలో ఉత్సాహంగా తమ నైపుణ్యాన్ని చాటుతారని తెలిపారు. విద్యార్థులు చిన్న తనం నుంచే అన్ని రంగాల్లో రాణించే విధంగా తమ శ్రీ చైతన్య పాఠశాలలో విద్యాభ్యాసం అందిస్తున్నామన్నారు. విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించే విధంగా క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్య అతిధి నరసింహులు స్పేస్, సైన్స్ అండ్ టెక్నాలజీ గురించి వివరించారు. ముఖ్య అతిధి చేతుల మీదుగా ఈ సంవత్సరం నాసా లో పాల్గొంటున్న విద్యార్థులకు నాసా కిట్స్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఐ. వెంకట్‌రెడ్డి, కో ఆర్డినేటర్ జితేందర్, పాఠశాల డీన్ మహేష్, సి బ్యాచ్ ఇన్‌చార్జ్ యాదగిరి, ప్రైమరీ ఇన్‌ఛార్జ్ అఖిల, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ దుర్గ, ఏ.ఒ మల్లేష్, నాసా ఇన్‌చార్జ్ అరుణ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఘనంగా దేవినేని చక్రవర్తి పుట్టిన రోజు వేడుకలు

● విజయ్‌నేత ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ ● ఓల్డ్ ఏజ్ హెూమ్‌లో అన్నదానం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃయువ నాయకులు, సామాజిక సేవకులు దేవినేని చక్రవర్తి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు మిత్రులు, శ్రేయోభిలాషులు దేవినేనికి పుష్పగుచ్ఛాలు అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త, తెలుగుదేశం పార్టీ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు గద్దె విజయ్ నేత ఆధ్వర్యంలో ఎన్జీఓస్‌కాలనీలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో వంద మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, కాంపాక్స్‌బాక్సులు, కలర్ పెన్సిల్స్, మిఠాయిలను దేవినేని చక్రవర్తి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గద్దె విజయ్‌నేత మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలను హంగు ఆర్భాటంతో కాకుండా సాదా సీదాగా మిత్రుల మధ్య జరుపుకోవడంతో పాటు పుట్టిన రోజు సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమం చేయాలనే తలంపుతో తన వంతుగా పది మందికి సహాయం చేయాలనే తపనతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల మధ్య వేడుకలు జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. రాజకీయ నాయకులు, వ్యాపారులు కూడా తమ పుట్టిన రోజు వేడుకలను పేదలు, అనాథల మధ్య జరుపుకోవడం ద్వారా సమాజంలోని అనాథలకు తమ వంతు ఆసరాను అందించిన



వారమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పెంటర్ శ్రీను, రామక్రిష్ణ, అయ్యప్ప, జై సింహగౌడ్, రవీందర్‌రెడ్డి, సుబ్బారావు, జిమ్ రాజు, కిషోర్‌గౌడ్, పండు, సాగర్, నవీన్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# సామ రంగారెడ్డి గెలుపు కోసం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి విస్తృత ప్రచారం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డి గెలుపుకోసం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. డివిజన్ పరిధిలోని శ్రీపురం కాలనీ, సాగర్ కాంప్లెక్స్ ఫేస్ –1, సాగర్ కాంప్లెక్స్ ఫేస్ –2 కాలనీలలో పార్టీ నాయకులతో కలిసి మొద్దు లచ్చిరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ గెలవడం ఖాయమని, ఎల్బీనగర్ నియోజకవర్గంలోకమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి సామ రంగారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పద్మారెడ్డి, బొమ్మ రఘురామ్‌నేత, శంకరయ్యగౌడ్, విష్ణువర్ధన్‌రావు, శరత్‌కుమార్, సందీప్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, పవన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, రవిశంకర్, శ్రీధర్‌రావు, చందు, శివశంకర్, వెంకట్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నరసింహారెడ్డి, వెంకట్రామ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రమేష్, నారాయణ, సురేష్, భరత్, ప్రేమ్, భాను, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, కాంగ్రెస్‌లను నమ్మితే మోసపోతారు

## గాజు గ్లాసుకు ఓటు వేసి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్‌ను గెలిపించాలి ముమ్మారెడ్డి విజయలక్ష్మి

కూకట్ పల్లి మేజర్ న్యూస్ , టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని కూకట్ పల్లి నియోజకవర్గ బిజెపి, జనసేన ఉమ్మడి బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ సతీమణి ముమ్మారెడ్డి విజయలక్ష్మి ప్రజలను కోరారు. కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్, యాదవ్ బస్తీలో పాదయాత్రనుబిజెపి బలపరిచిన జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ సతీమణి ముమ్మారెడ్డి విజయలక్ష్మి ప్రారంభించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి జనసేన, బిజెపి సిద్ధాంతాలను వివరిస్తూ కరపత్రాలను పంచుతూ పాదయాత్ర ప్రారంభించారు . ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం లో పోటీ చేస్తున్న అభ్యర్థుల కంటే విద్యావంతుడు, వివేకశీలి వ్యక్తి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వేలాదిమంది పేదలకు సహాయం అందిస్తున్నారని తెలిపారు. ఎంతో మంది పేద విద్యార్థులను చదివిస్తున్నారని అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రజలకు 30 సంవత్సరాలుగా అందుబాటులోనే ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. ఈనెల 30 మీ అమూల్యమైన ఓటును గాజు గ్లాసు గుర్తు మీద వేసి అఖండ మెజారిటీతో ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిట్ల మనోహర్, తూము శైలేష్,



ఇ.సాయి, దాకయ్య, రవి గౌడ్, అభిషేక్, పద్మజ, తేజశ్రీ, బిజెపి నాయకులు, జనసేన నాయకులు, వీరమహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఖైరతాబాద్‌లో మహిళా సాధికారిక సభ



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతిని సందర్భంగా ఖైరతాబాద్ నియోజకవర్గం లోని బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 10 ,11 ఇండోర్ మజీద్ వెనక గఫర్ కాలనీలో మహిళా సాధికారిక సభను నిర్వహి ంచడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి విజయ రెడ్డి పాల్గొని మహిళలను ఉద్దేశించి ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో మహిళలను అన్ని రంగాలలో ముందుకు తీసుకురావడానికి మహిళలకు ఎన్నో రకాల పథకాలని అమలు చేశారని గుర్తు చేశారు అలాంటి పథకాలే మళ్లీ రావాలి అంటే దేశంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీని అధికారులు తెస్తేనే సాధ్యమవుతుందని తెలియ జేశారు, కార్యక్రమంలో సిపిఐ సిపిఎం నాయకులు, కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్లు, పలు డివిజన్ల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ మహిళా నాయకులు, ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్‌ను గెలిపించాలని ప్రచారం చేసిన సిపిఐ నేతలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్పల్లి నియోజకవర్గం అభివృాఎద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని సిపిఐ మండల కార్యదర్శి జి కృాఎష్ణ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ సిపిఐ పార్టీ బలపరచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ ను గెలిపించాలని చెయ్యి గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటతో గెలిపించాలని కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలనగర్ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో సీపీఐ మండల కార్యదర్శి జీ.కృాఎష్ణ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఈక్వల్, రాజు, సీపీఐ కార్యకర్తలు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో ఈనెల 28, 29, 30 తేదీల్లో..
# అతిపెద్ద ఫార్మాస్యూటికల్ ఇండియా ఎక్స్‌పో

హైదరాబాద్, మేజర్ న్యూస్: దక్షిణాసియాలో అతిపెద్ద ఫార్మాస్యూటికల్ పరిశ్రమ ఈవెంట్గా సీపీహెచ్ఐ, పీఎంఈసీ ఇండియా ఎక్స్పో ఈ నెల 28,29,30వ తేదీల్లో ఢిల్లీలోని గ్రేటర్ నోయిడాలో నిర్వహించనున్నట్లు ఇన్ఫార్మా మార్కెట్స్ మేనేజింగ్ డైరెక్టర్ మిస్టర్ యోగేష్ ముద్రాస్ తెలిపారు. విజ్ఞానం, సాంకేతికత, మార్కెట్ అవకాశాలతో సహా పరిశ్రమలోని వివిధ అంశాలను అనుసంధానించే మార్కెట్ ప్లేస్గా ఈ ఎక్స్పో పని చేయాలని లక్ష్యంగా ఉందన్నారు. సీపీహెచ్ఐ, పీఎంఈసీ1500 మంది ప్రదర్శనకారులకు ఆతిథ్యం ఇవ్వనుందన్నారు. ఈ మూడు రోజుల ఈవెంట్లో 150 పైగా దేశాల నుంచి 45 వేల కంటే ఎక్కువ మంది సందర్శకులు రానున్నారని పేర్కొన్నారు. ఇది హై–ర్యాంకింగ్ ఫార్మాస్యూటికల్ ఎగ్జిక్యూటివ్లు, కొనుగోలుదారులు, ప్రొక్యూర్మెంట్ మేనేజర్లు, కాంట్రాక్ట్ తయారీదారులు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్లు, నేషనల్, స్టేట్ రెగ్యులేటరీ బోర్డు, విధాన రూపకర్తలతో నేరుగా నిమగ్నమయ్యే అవకాశాన్ని అందిస్తుందని తెలిపారు. భారతదేశంలోని ఆర్థిక అనిశ్చితులు, దేశీయ వాణిజ్య సవాళ్లను పరిష్కరించడానికి వ్యాపారాన్ని నిర్వహించడానికి వినూత్న పరిష్కారాలను అన్వేషించడానికి ఈ ఎక్స్పో ఒక వేదికగా పని చేస్తోందన్నారు.

# ఘనంగా శెట్టిబలిజ కార్తీక వనభోజనాలు

- కుటుంబ సభ్యులతో సమా తరలివచ్చిన శెట్టిబలిజ సోదరులు
- అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు
- హాజరైన రాజకీయ నాయకులు ప్రసంగాలు







హైదరాబాద్ : కార్తీకమాసంలో నిర్వహించే వనభోజనాలు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని శెట్టిబలిజ యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు సింహాచలం, అధ్యక్షుడు కండిబోయన శ్రీనివాస్ అన్నారు. చింతల్ డివిజన్ హెచ్ఎంటీ కాలనీలో వేంకటేశ్వరాలయంలోని హరిహర మండపంలో ఆదివారం పండుగ వాతావరణం నెలకొంది. వందలాది మంది శెట్టిబలజి సోదరులు కుటుంబస భ్యులతో సహా తరలివచ్చారు. ఈకార్యక్రమానికి కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి కేపీ వివేకానంద్ గౌడ్, బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్, కెఎం ప్రతాప్‌లు హాజరై శెట్టిబలిజ కులస్థులకు అండగా ఉంటామన్నారు. అనంతరం వచ్చే ఎన్నికల్లో తమకే మద్దతు తెలపాలని కోరారు. వన భోజనాల సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిచేలా ఏర్పాటు చేసిన సంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చిన్నారుల నృత్య ప్రదర్శనలు అలరించారు.

**చిట్టూరి దంపతులకు ఘన సన్మానం :** కుద్బుల్లాపూర్‌లో ఉన్న 100 గజాల తన సొంత స్థలాన్ని శెట్టిబలిజ యువజన సంఘ భవనానికి అందజేసారు. ఈ సందర్భంగా శెట్టిబలిజ యువజన సంఘ సభ్యులు, బిఆర్ఎస్ అభ్యర్థి కే.పీ వివేకానంద్ గౌడ్ సూర్యనారాయణ దంపతులకు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో శెట్టిబలిజ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కండిబోయిన శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు దొంగ సంహాచలం, గుబ్బల వీరంశెట్టి ప్రధాన కార్యదర్శి పిచ్చెట్టి సత్యనారాయణ, ట్రెజరర్ కట్టా సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు మట్టమర్తి రామదాసు, వాసంశెట్టి విద్యాసాగర్, సంఘం నేతలు పాల్గొన్నారు.

# గాంధీని మరోసారి ఆశీర్వదించాలి

## కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి



చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని వేముకుంట,బిక్షపతి ఎన్ క్లేవ్,మిథిన్ ఎన్క్లేవ్ ,జవహర్ నగర్,కైలాష్ నగర్ ,వీకర్ సెక్షన్ కాలనీలలో చందానగర్ డివిజన్ బిఆర్ఏస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఏస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అనుబంధ సంఘాలతో కలిసి చందానగర్ డివిజన్ బిఆర్ఏస్ పార్టీ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఏస్ పార్టీ పేద ప్రజల కోసం ఆసర పింఛన్లు,దళిత బంధు,బిసి బంధు,రైతు బంధు ఇలా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని అన్నారు.అంతేకాకుండా మహిళల సంక్షేమం కోసం వడ్డీ లేని రుణాలు,వడ్డీ మాఫీ,షీటీం ,భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి సహకారం అందిస్తున్నారని తెలిపారు.నగరానికి ప్రముఖ ఐటి కంపెనీలు రావడంలో కేసిఆర్, కేటీఆర్ గారు చేసిన కృాఎషి గుర్తించి అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఏస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కాలనీవాసులు రవీందర్ రావు,లక్ష్మినారాయణ గౌడ్,జనార్ధన్ రెడ్డి,వులిపాటి నాగరాజు,భవాని చాదరి,ధనలక్ష్మి,వరలక్ష్మి, శోభాదూబె ,అక్బర్,యూసుఫ్,నరేందర్ బల్లా, హరీష్, రాజశేఖర్,అవినాష్ ,రాహుల్, సిఖిందర్, ఏడుకొండలు, జయరాజ్,ప్రసాద్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# 23న శిల్పకళా వేదికలో కూచిపూడి నృత్య ప్రదర్శన : పద్మ కళ్యాణ్



సోమాజిగూడా/మేజర్ న్యూస్: సంచలన స్కూల్ ఆఫ్ డ్యాన్స్ వారి 40 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 23 న శిల్ప కళా వేదిక లో 150 మంది కూచిపూడి కళాకారులచే నృాఎత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించనున్నట్లు స్కూల్ వ్యవస్థాపకురాలు పద్మ కళ్యాణ్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ తన దగ్గర 600 మందికి పైగా విద్యార్థులు నాట్యం నేర్చుకున్నారని, ఈ నెల 23 న శిల్ప కళా వేదికలో 150 మంది కళాకారులచే నృాఎత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించనున్నట్లు, ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సముద్రాల వేణుగోపాల చారి, సి వి ఎల్ నరసింహ రావు తదితరులు పాల్గొంటారని ఆమె తెలిపారు.

## జనసేన గెలుపు కోసం ప్రచారం



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: కూకట్ పల్లి నియోజకవర్గంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ ఫోర్త్ ఫేస్ లో ప్రచారాన్ని నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ బలపరిచిన జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ గెలుపు పై బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకులు షేక్ షాజహాన్ మాట్లాడుతూ జనసేన గెలుపు కోసం పార్టీ శ్రేణులు ఇంటింటికి ప్రచారం చేస్తూ జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ను గెలిపిస్తే భవిష్యత్తులో కూకట్ నియోజకవర్గం ఆదర్శంగా ఉంటుందన్న సంకేతాలు ఇస్తూ ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అవినీతి హెచ్ మీరు పోయి కుటుంబ పాలనగా కొనసాగుతుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రం మరింత అభివృాఎద్ధి చెందుతుందన్నారు. ఈనెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నికల్లో జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ను గెలిపించాలని కోరారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాబోయే రోజుల్లో కీలక రాజకీయాల్లో పాత్ర పోషిస్తారని తెలిపారు. ప్రేమ్ కుమార్ గెలుపుతో కూకట్ పల్లి నియోజకవర్గం లో మార్పు ప్రారంభమవుతుందన్నారు.

## ఎంతో అభివృద్ధి చేశాం... ఇంకా అభివృద్ధి చేస్తాం

### ఎమ్మెల్యే కేపీ వివేకానంద



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : దశాబ్దాలుగా పరిపాలించిన పార్టీలు చేయలేని ఎన్నో అభివృాఎద్ధి పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసి చూపించండి అని, ఇంకా చేయాల్సింది చాలా ఉందని, నియోజకవర్గాన్ని మరింత అభివృాఎద్ధి చేసుకునేందుకు ముచ్చటగా మూడవసారి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించవలసిందిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం జరిగిన ఎన్నికల ప్రచారంలో 131 కుత్బుల్లాపూర్ డివిజన్ సిల్వర్ స్ప్రింగ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసి మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం పనిచేసే బిఆర్ఎస్ ప్రభుత్వమే అనడానికి నిదర్శనంగా గత తొమ్మిదేళ్ల కాలంలో 131 డివిజన్ ను కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృాఎద్ధి చేశామని అన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృాఎద్ధి చేస్తామన్నారు. ప్రతిపక్ష నాయకులు ఎన్నికలవేళ పగటివేషగాళ్లలా తిరుగుతూ ఆచరణకు సాధ్యం కానీ అడ్డగోలు హామీలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు. గ్యారెంటీ లేని వారంటీలతో ప్రజలు మోసపోవద్దన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిది ఏళ్లలో చేపట్టిన అభివృాఎద్ధిని కొనసాగించేందుకు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడవ నెంబర్ పై ఓటు వేసి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిల్వర్ స్ప్రింగ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జి. రాజేందర్, ఉపాధ్యక్షులు లాల్ చంద్ విశ్వకర్మ, ప్రధాన కార్యదర్శి ఈ. రాకేష్, కోశాధికారి ఆర్. ఏ. పద్మనాభరావు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందకు మద్దతుగా విస్తృత ప్రచారం

### నిర్వహించిన కౌన్సిలర్ బుచ్చి రెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బు ల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కె. పి. వివేకా నందకు మద్దతుగా సోమవారం దుండిగల్ మున్సి పాలిటీ బౌరంపేట ఇందిరమ్మ కాలనీ 19వ వార్డులో కౌన్సిలర్ బుచ్చి రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ కాల నీలో చేపట్టిన పలు అభివృాఎద్ధి కార్యక్రమాలను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి వివేకానందని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నీతి మాలిన రాజకీయాలు కాదు - నిబద్ధత కలిగిన రాజకీయాలే నా లక్ష్యం

● మీ ప్రాంత బిడ్డగా మీకు అందుబాటులో ఉండే తనను ఆశీర్వదించండి ● అవినీతి బీఆర్ఎస్‌కు, అమ్ముడు పోయే కాంగ్రెస్‌లకు బుద్ధి చెప్పండి ● ఎల్బీనగర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి





వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃచట్ట సభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన పార్టీ అభ్యర్థినైన తనను గెలిపించి, మహిళల మంగళసూ త్రాలు తెంచిన సుధీర్‌రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని ఎల్బీనగర్ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి కోరారు. సోమవారం వనస్థలిపురం మన్సూరాబాద్, చైతన్యపురి, డివిజన్‌లలో కార్పొరేటర్లు రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, కొప్పుల నర్సింహ్మారెడ్డి, రంగా నర్సింహ్మగుప్తాలతో కలిసి సామ రంగారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవ చేయాలనే ధృడ సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చిన తాను గత 16 సంవత్సరాలుగా నియోజకవర్గం ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకున్నానన్నారు. సుధీర్‌రెడ్డి మాదిరిగా తాను నీతి మాలిన రాజకీయాలు చేయనని, నిబద్ధత కల్గిన రాజకీయాలు చేస్తానన్నారు. తనను విభేదించినపుడు రౌడీషీటర్ అయిన వ్యక్తులు తనను సమర్థిస్తే పునీతులుగా మారతారా అని సామ రంగారెడ్డి ప్రశ్నించారు. సుధీర్‌రెడ్డి తీరును చూస్తే ఊసరవెల్లి సైతం సిగ్గు పడుతుందన్నారు. మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించిన బిజెపి కావాలో, మహిళల మంగళసూత్రాలు తెంచిన సుధీర్‌రెడ్డి కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో రౌడీ పాలనకు చరమ గీతం పాడి, సుపరిపాలన కోసం బిజెపికి ఓటు వేసి గెలిపించడానికి నియోజకవర్గం ప్రజలు సంసిద్ధులై ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలను ప్రజలు నమ్మట్లేదని, కాంగ్రెస్‌ను గెలిపిస్తే పార్టీ మారకుండా ఉంటారనే గ్యారంటీ లేదన్నారు. ఇక్కడే పుట్టానని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధికి ఇన్ని రోజులు ఎల్బీనగర్ ఎందుకు గుర్తు రాలేదని సామ రంగారెడ్డి ప్రశ్నించారు. 2018లో కాంగ్రెస్ నుంచి గెలిచిన సుదీర్‌రెడ్డి అధికార పార్టీకి అమ్ముడు పోయారన్నారు. మళ్లీ ఇపుడు ఓటు వేస్తే అమ్ముడు పోరనే నమ్మకం లేదన్నారు. సుధీర్‌రెడ్డి, మధుయాష్కి ఇద్దరు ఒక్క తాను ముక్కలే అన్నారు. అమ్ముడుపోవడమనే గుణం కాంగ్రెస్ డిఎన్‌ఎలోనే ఉందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మెనిఫెస్టోల కంటె బిజెపి మెనిఫెస్టోనే బాగుందనే అభిప్రాయం ప్రజల్లో ఉందన్నారు. బిజెపి మ్యానిఫెస్టోలో జిహెచ్ఎమ్‌సి పరిధిలోని వరదనీరు, డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళనకు ప్రాధాన్యతను ఇచ్చిన విషయాన్ని ఎల్బీనగర్ ప్రజలు గుర్తించాలని ఆయన కోరారు. బిజెపిని గెలిపిస్తే వరద నీరు , డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు.

**సుధీర్‌రెడ్డి అప్రజాస్వామిక వాది : కార్పోరేటర్ రాగుల ..** తనను గెలిపించిన ప్రజల అభీష్టాలను, ఆకాంక్షలను పట్టించుకోని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తన మాదిరిగానే ప్రజల మద్దతుతో గెలిచిన బిజెపి కార్పోరేటర్ల పట్ల వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటి4దని వనస్థలిపురం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు కొత్త రవీందర్‌గౌడ్, నూతి శ్రీనివాస్, కాటం క్రాంతిగౌడ్, అంజన్ కుమార్‌గౌడ్, తడకమళ్ల విజయ్‌కుమార్, రాథోడ్, నాయిని శ్రీకాంత్‌రెడ్డి, మహిళా నాయకురాలు రేవతి, కాలనీ అధ్యక్షులు భూపతిరెడ్డి, లక్ష్మీనారాయణ, సతీష్‌గౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ మేజర్ న్యూస్ : ప్రచారంలో వేగం పెంచి, ప్రతిపక్షాల అంచనాలకు సైతం అందకుండా రెండవ దఫా ప్రచారంలో టాప్ స్పీడ్ లో దూసుకుపోతున్న ఉప్పల్ నియోజకవర్గ బిఅర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి , బిఆర్ఎస్ గ్రేటర్ సీనియర్ నాయకులు సాయి జెన్ శేఖర్ ఆధ్వర్యంలో, సోమవారం నాడు హెచ్ఎంటి నగర్ లోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, కాలనీలో పాదయాత్ర నిర్వహించి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ నేథ్యంలో తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృాఎద్ధిని, ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలకు స్పష్టంగా వివరించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో తెలంగాణ ఎలా ఉండేదో, తెలంగాణ సాధించిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో ఎంత అభివృాఎద్ధి జరిగిందో ఒక్కసారి ఆలోచించాలని కోరారు. అభివృాఎద్ధి చేసిన బిఅర్ఎస్ పార్టీకే పట్టం కట్టాలని, కేసీఆర్ ని మూడవసారి ముఖ్యమంత్రిని చెయ్యాలని, ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి తనని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ మేనిఫెస్టో

## తమలపాకుల హర్షలత



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్: పేదల సంక్షేమమే కాంగ్రెస్ మేనిఫెస్టో అని,కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే వందరోజుల్లో వాగ్దానం చేసిన 6 గ్యారంటీలను అమలు చేసి తీరుతామని ఆర్కేపురం డివిజన్ సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు తమలపాకుల హర్షలత అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కిచెన్న గారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ సోమవారం ఆర్కేపురం డివిజన్ చిత్రలేఅవుట్ కాలనీ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి ఓటమి దిగులు పట్టుకుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని, కేఎల్ఆర్ కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శకుంతల, శిరీష చౌదరి, నిర్మల రెడ్డి, నీలిమ, ఉషారాణి ,బాలమణి ,లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం : ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్

● కాంగ్రెస్ పార్టీలో మహిళలకు పెద్దపీట ● కూకట్‌పల్లిలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరిన పెద్ద ఎత్తున మహిళలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కాంగ్రెస్ పార్టీ తోనే పేదలకు న్యాయం జరుగుతుందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ కి చెందిన కృాఎష్ణవేణి గతంలో కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరి తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి డా. సత్యం శ్రీరంగం ఆధ్వర్యంలో బండి రమేష్ సమక్షంలో వారు వారి కుటుంబ సభ్యులు 100 మంది మహిళలతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బండి రమేష్ వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో ప్రజలకు స్వేచ్ఛ, సమన్యాయం లేదంటూ విమర్శించారు. హక్కుల కోసం తెలంగాణ ప్రజలు మరోసారి ఉద్యమించాల్సిన పరిస్థితి వచ్చిందని పిలువునిచ్చారు. నాలుగు కోట్ల ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, అభివృాఎద్ధి ఇచ్చేందుకు కాంగ్రెస్ మ్యానిఫెస్టో రూపొందించిందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు మార్పు కోరుతున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో బీజేపీ పరిస్థితి దయనీయంగా ఉందని ఆ పార్టీలో నాయకులు ఒక్కొక్కరుగా వీడి కాంగ్రెస్ లో చేరుతున్న విషయాన్ని మరువరాదన్నారు. ఆ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో సింగిల్ డిపాజిట్లు రావని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లు, యూత్ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



కాప్రా, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీనీ వీడిన సీనియర్ నేతలు, ఆటో డ్రైవర్లు 30 ఏళ్లుగా పార్టీకి పని చేస్తూ, పార్టీలోని అంతర్గత సమస్యల కారణంగా అసంతృాఎప్తితో పార్టీని వీడి. ఉప్పల్ సీనియర్ నాయకుడు నీలంరెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్రెడ్డి గార్ల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. డివిజన్ పరిధిలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఇంద్రనగర్ ఆటో స్టాండ్ వారు 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో పని చేసి తీవ్ర అసంతృాఎప్తి వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి సంపూర్ణ మద్దతు తెలుపుతూ బీఆర్ఎస్ లో చేరడం జరిగింది. వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పానుగంటి ఉపేందర్, నాగలక్ష్మి నర్సింహా, పంగ రాజు, కృాఎష్ణ, సంపత్, విజయ్, గౌడ్, రవి, కుమార్, బొండాల కుమార్, బిల్డర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మధురానగర్‌లో కార్తీక వన భోజన మహోత్సవం

-శివపార్వతుల కళ్యాణం, సత్యనారాయణస్వామి వ్రతం -హాజరైన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి





వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీ బి–బ్లాక్, ఫ్లాట్ నెంబర్ 59 వద్ద సోమవారం కార్తీక మాస వన భోజన మహోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో భాగంగా నిర్వాహకులు శివపార్వతుల కళ్యాణం, సత్యనారాయణస్వామి వ్రతం వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చేపట్టిన అన్నదానం కార్యక్రమంలో మాగంటి గోపీనాథ్ పాల్గొని భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దేదీప్య విజయ్, నాయకులు అంబటి రామకృష్ణ, దేవిరెడ్డి నాగార్జునరెడ్డి, కార్యక్రమ నిర్వాహకులు శ్రీకాంత్‌రెడ్డి, శివరామకృష్ణ వరప్రసాద్, రాజేంద్రప్రసాద్, సాయిరఘు, రాము కుమార్, పార్టీ నాయకులు చిన్న రమేష్, శ్యాంరావు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ప్రభుత్వంలోనైనా ఎంబీసీ సంచార కులాలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి



సోమాజిగూడా/మేజర్ న్యూస్: అత్యంత వెనుకబడిన యంబీసీ కులాలకు చెందిన వారికి ఇప్పటి వరకు రాజకీయ ప్రాతినిధ్యం దక్కలేదని, దీనిని దృష్టిలో ఉంచుకుని రాజకీయ ప్రాతినిధ్యం లేని అత్యంత వెనుకబడిన కులాలైన ఎం బి సి లకు ఆర్థిక, రాజకీయ రంగాల్లో అవకాశాలు లేవని, ఈసారి ఎన్నికల్లో ఎన్నుకోబడే ప్రభుత్వంలో ఎంబీసీ సంచార కులాలకు రాజకీయ అవకాశాలు కల్పించాలని ఎంబీసీ సంఘాల అధ్యక్షుడు బెక్కం వెంకట్ అన్ని రాజకీయ పార్టీల నాయకులను డిమాండ్ చేశారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బీసీలలో అత్యంత వెనుకబడిన కులాలు ఎంబీసీ, డి ఎన్ టి కులాల అభివృాఎద్ధి ,ఆర్థిక, సంక్షేమ రాజకీయాల అంశాలపై చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బెక్కం వెంకట్ తో పాటు యం.బి.సి డి.ఎన్.టి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బంగారు నర్సింహ సాగర్, ఎంబీసీ జాతీయ నాయకులు పల్లె సత్యం వంశరాజ్ తదితరులు మాట్లాడుతూ బీసీలలో రాజకీయ ప్రాతినిధ్యం లేని అత్యంత వెనుకబడిన కులాలకు ఆర్థిక, రాజకీయ రంగాల్లో అవకాశాలు దక్కలేదని, ప్రతీపార్టీ నిర్వహించే ఎన్నికల సభలలో ఎంబీసీ డి.ఎన్.టి గురించి ప్రస్తావించాలని డిమాండ్ చేశారు. కులగణన జరిపి జనాభా ధామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. బీసీ ఎ బి డి లలో ఉన్న కులాలలో ఉన్న వారిని ప్రక్షాళన చేసి ఎంబీసీ డి.ఎన్.టి లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఎంబీసీ- డి.ఎన్.టి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని,ఎంబీసీ డి.ఎన్.టిలకు మెడికల్,ఇంజనీరింగ్, వివిధ డిగ్రీ, పీజీ సీట్లలో రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని,విద్యా ,ఉద్యోగ రంగాలలో ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని,రాబోయే ప్రభుత్వం తమ కులాలను గుర్తించి ప్రతికులానికి కార్పోరేషన్ ఏర్పాటు చేసి పాలక మండళ్లను నియమించి, బడ్జెట్ కేటాయించాలన్నారు.బీసీ,ఎంబీసీ కార్పోరేషన్లకు చైర్మన్ లను నియమించాలని,రాజకీయాలలో అవకాశం దక్కని కులాలకు ఎమ్మెల్సీ పదవులు, నామినేటెడ్ పదవులు ఇచ్చి గౌరవించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దూదేకుల సత్తార్ సాహెబ్ ,కోల శ్రీనివాస్,ఎత్తరి అంతయ్య , మీనగ గోపి ,నరసింహ,కె మురళీకృాఎష్ణ, వంటెద్దు నరేందర్ వంశరాజ్ , మాదం శెట్టి కృాఎష్ణ సాగర్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు ,తెలంగాణ ఉద్యమకారుడు నర్సింగ్‌రావు ఇక లేడు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ కవాడిగూడ సీనియర్ జర్నలిస్టు నర్సింగ్‌రావు అకాల మృతికి ముషీరాబాద్ దిగ్ర్భాంతికి లోనయ్యింది.ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. గత నాలుగురోజులుగా ఆసుపత్రిలో చికిత్సపొందుతూ సోమవారం డిశ్చార్జ్ అయ్యాడు .ముషీరాబాద్ ఎమ్మెల్యే ,ముషీరాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి ముఠాగోపాల్,బీఆర్‌ఎస్‌నేతలు ముఠా జయసింహ, వి.శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్ యాదవ్,బీజేపీ అభ్యర్థి పూసరాజు, తెలంగాణ జనసమితి అధినేత ప్రొ.కోదండరామ్,నర్సయ్య, ఎంఆర్‌పీఎస్ అధినేత మందకృష్ణమాదిగ, ప్రజాగాయని విమలక్క, అన్నిపార్టీల నేతలు నర్సింగ్‌రావుకు నివాళులు అర్పించారు.కవాడిగూడ,ముషీరాబాద్ ప్రజలు నర్సింగ్‌రావు అంతిమయాత్రలో పాల్గొన్నారు.స్థానిక జర్నలిస్టులు పాల్గొని నర్సింగ్‌రావుకు నివాళులు అర్పించారు.నర్సింగ్‌తో తమకు ఉన్న అనుబంధాన్నిగుర్తుచేసుకుని కన్నీరుమున్నీరు అయ్యారు. తెలంగాణ ఉద్యమంలో కీలకభూమిక పోషించడమేగాక, కొండాలక్ష్మణ్‌బాపూజీ విగ్రహ ప్రతిష్టకు నర్సింగ్‌రావు విశేష కృషిచేసాడు.స్థానిక బస్తీలో పలుసమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పాల్గొని ప్రజలకు మద్దతుగా నిలిచాడని నేతలు నివాళులు అర్పించారు.

## బిఆర్‌ఎస్ పార్టీని గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేస్తున్న ఓరుగంటి

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :బిఆర్ ఎస్ పార్టీఇంటింటి ప్రచార కార్యక్రమ లో భాగంగా టిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఓరుగంటి వెంకటేష్ గౌడ్ లింగోజిగూడ డివిజన్ పరిధిలోని మసీద్ గల్లీలో ప్రచారం నిర్వహిస్తూ, ఎల్బీనగర్ లో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి, ఎల్బీనగర్ మూల మూలలు తెలిసిన నాయకుడు, పేద ప్రజల కష్టాలు తీర్చే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ని వచ్చే ఎన్నికల్లో పెద్ద మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గం పరి దిలోని కొత్తపేట్ ఫ్రూట్ మార్కెట్లు తరలించి 1000 పడకల ఆసుపత్రిని 1200 కోట్ల నిధులతో నిర్మాణం చేస్తున్నారని, అదేవిధంగా ఆటోనగర్ డంపింగ్ యార్డ్ తరలింపు, ఎస్ ఆర్ డి పి మరియు ఎస్ డి పి పథకాల విధులతో ఫ్లైఓవర్లు ఆర్డర్ పాసులు మరియు ఆక్సిజన్ పార్కులు నిర్మించారని, అదేవిధంగా ఎస్‌ఎండిపి నిధులతో బాక్స్ డ్రైవ్ కాలువలు నిర్మించి వరదనీటి సమస్యలు తీర్చారని అన్నారు, అదేవిధంగా దళిత బంధు బీసీ బందు ఒంటరి మహిళలకు చేయూత మరియు కళ్యాణ లక్ష్మి లాంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజలను ఆదుకునే నాయకుడైన సుధీర్ రెడ్డినీ మెజార్టీతో గెలిపించాలని వెంకటేష్ గౌడ్ కోరారు .ఇటీవల కాలంలో కొంతమంది కాంగ్రెస్ బిజెపి నాయకులు కులాలు బతాల పేరుతో ఓట్లు అడుగుతున్నారని



అటువంటి ప్రజల మధ్య ఉన్నటువంటి నాయకులను చిత్తుచిత్తుగా ఓడించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో నంది కంటి చంద్రశేఖర్, బాలకిషన్ ,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



ఉప్పల్ నియోజకవర్గం బీ ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి గారి గెలువు కొరకు చర్లపల్లి డివిజన్ ఐజీ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ . ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ మేనిఫెస్టో, కేసీఆర్ చేసిన అభివృాఎద్ధిని ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు,మహిళలు,బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయం : బీఆర్‌ఎస్ యాఖత్ పురా ఎమ్మెల్యే అభ్యర్థి సామ సుందర్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా సింగరేణి కాలనీ. బస్తీల్లో , బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సుందర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా వినూత్న పథకాలు చేపట్టి తెలంగాణ ప్రజలకు సంక్షేమాన్ని అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామ రక్ష అని, లబ్ధిదారులంతా బీఆర్‌ఎస్ కు ఓటు వేసి గెలిపిస్తారని అన్నారు. అభివృాఎద్ధి చేస్తున్న పార్టీని ఆదరించి మళ్లీ అధికారంలోకి తెస్తే రైతు బంధు రూ.16 వేలకు పెంచనున్నారని, వికలాంగుల పించన్లు రూ.6 వేలకు, వయోవృాఎద్ధులు, వితంతువుల పించన్లు రూ.5 వేలకు పెరగనున్నాయని, సన్న బియ్యం పంపిణీ చేస్తారని తెలిపారు. ఎన్నికలు వస్తే హామీలు ఇచ్చి చేతులు దులుపుకొని పోయే వాళ్లు చాలా మంది వస్తా రని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. తొమ్మిదేండ్లలో హైదరాబాద్ విశ్వనగరంగా మారిందని అన్నారు. ప్రపంచంలోని దిగ్గజ మల్టీనేషనల్ కంపనీలన్నీ ఇవాళ్ల హైదరాబాద్కు క్యూ కడుతున్నాయని, తనను గెలిపిస్తే అందుబాటులో ఉండి సేవలందిస్తానన్నారు. నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడు తున్నారు...

## బీఆర్‌ఎస్ పార్టీలోకి భారిగా చేరికలు

### - యువతకు సముచిత స్థానం లభించేది మా పార్టీలోనే - మాగంటి గోపీనాథ్



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధనకు కృషి చేసిన యువకులకు ఉద్యోగాల దార్వ ఉపాది కల్పించడంతో పాటు రాజకీయాల్లో వారికి సముచిత స్థానం కల్పిస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కరే అని జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్‌కు చెందిన ఎంఐఎం పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం మాగంటి గోపీనాథ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతీ డివిజన్‌లో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం దిశగా ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టాను. నీటి కోసం రిజర్వాయర్, పేదమధ్య తరగతి ప్రజల శుభకార్యాలయాలకు మల్టీలెవల్ ఏసీ ఫంక్షన్ హాల్, యవతకు మంచి భవిష్యత్తు అంధించాలన్న సంకల్పముతో ఏడు ఎకరాలలో ప్లేగ్రౌండ్ అభివృద్ధి పనలు అలాగే కులమతాలకతీతంగా ప్రతీ పండుగకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం కానుకలు అందజేస్తుందని గుర్తు చేశారు. మౌలిక సదుపాయాల కల్పనకు గల్లీగల్లిల్లో సివరేజ్, వాటర్ పైప్‌లైన్ ఏర్పాటుతో పాటు సీసి రోడ్లు వేయడం జరుగుతుందని తెలిపారు. పార్టీలోకి వచ్చిన వారికి సందర్భాఅనుసారం సముచిత స్థానం లభిస్తుందని తెలుపుతూ వారిని అభినందించారు. అధిక శాతం యవకులు ఓటింగ్‌లో పాల్గొనంతో పాటు పార్టీ అందజేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి బీఆర్‌ఎస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారు సలావుద్దీన్, ఖాజ, కలీం, అర్షద్, ముస్తాఫ, బబ్లూ, వాహెద్ మరియు మిత్ర బృందం. ఈ కార్యక్రమంలో నేతలు నజీర్, బషీర్, సురేందర్, సమీన తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థులకు అన్యాయం చేస్తున్న బి.ఆర్.ఎస్ ఓటమి కోసం పని చేస్తాం

### తెలంగాణ ఇంజనీరింగ్ స్టూడెంట్ జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు రాయ చరణ్

సోమాజిగూడా/మేజర్ న్యూస్:6 గత తొమ్మిది సంవత్సరాలనుండి ఇంజనీరింగ్ విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, బి ఆర్ ఎస్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే నిరుపేద విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యకు దూరం కావలసిన పరిస్థితి వస్తుందని తెలంగాణ ఇంజనీరింగ్ స్టూడెంట్ జె ఎ సి రాష్ట్ర అధ్యక్షుడు రాయచుర్ శరణ్ కుమార్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జె ఎ సి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థుల ఫీజులు పెంచుతున్నా కూడా ఫీజు రీయెంబర్స్ మెంట్ పెంచలేదని, స్కాలర్ షిప్ లను 2008 నుండి నేటి వరకు పెంచిన దాఖలాలు లేవని తెలిపారు.2003 లో మార్పు చేసిన సిలబస్ నే నేటికీ కొనసాగిస్తున్నారన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఎన్నిసార్లు కెసిఆర్ ను, కె టి ఆర్ ను కలిసినా న్యాయం జరగలేదని, ఈ ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీకి ఇంజనీరింగ్ విద్యార్థుల కుటుంబాలు అందరు బుద్ది చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జె ఎ సి ప్రధాన కార్యదర్శి గుండ్ల కార్తీక్, ఉమా మహేష్, సోమ్లా నాయక్, సంపత్, సుమంత్, రహమాన్, ప్రశాంత్, మణికంఠ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు కచ్చితంగా పాటించాలి

## -ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించిన ట్రాఫిక్ ఏసీపీ జి.శంకర్‌రాజు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రోడ్లపై వెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు కచ్చితంగా పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని బేగంపేట్ ట్రాఫిక్ ఏసీపీ జి.శంకర్‌రాజు సూచించారు. ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ బేగంపేట్ సిబ్బంది ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఒమేగా హాస్పిటల్ వారికి ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బేగంపేట్ టీటీఐ ఏసీపీ జి.శంకర్‌రాజు హాజరై ట్రాఫిక్ నిబంధనలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. స్టాప్‌లైన్, ట్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ తదితర అంశాలతోపాటు ట్రాఫిక్ పోలీసులు ఏవిధంగా రోడ్లపై ట్రాఫిక్ నియంత్రణ చేస్తారనే విషయాలను ఆయన తెలిపారు. ముఖ్యంగా రోడ్లపై ప్రయాణించేటపుడు ట్రాఫిక్ సిగ్నల్ లైట్స్‌ను గమనించాలన్నారు. జీబ్రా క్రాసింగ్ వద్ద మాత్రమే రోడ్డు దాటాలని తెలిపారు. రెడ్ సిగ్నల్ పడనప్పుడు వాహనాలను తప్పకుండా ఆపాలని, అలా ఆపకుండా వెళ్లినప్పుడు మాత్రమే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. యువత సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేస్తూ, రాంగ్ రూట్‌లో ప్రయాణించడం వల్ల వారి అమూల్యమైన ప్రాణాలు పోగొట్టుకుంటుండంతో వారి కుటుంబాల్లో విషాదం నెలకొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనాలను అతి వేగంగా నడపడం ఎప్పటికీ ప్రమాదకరమేనన్నారు. రహదారులపై క్రమశిక్షణతో వ్యవహరించాలని, మీ రక్షణ, ఇతరుల రక్షణకోసం వాహనాలను జాగ్రత్తగా నడపాలని ఏసీపీ జి.శంకర్‌రాజు సూచించారు. రోడ్డు మీద నడిచే వారు ఎప్పుడు కూడా దృష్టి, మనసు పూర్తిగా రోడ్డు మీద లగ్నం చేయాలన్నారు. వాహనం నడిపించేవారు ఖచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ట్రాఫిక్ ఏసీపీ సూచించారు. అదేవిధంగా ద్విచక్ర వాహనం నడిపేవారు హెల్మెట్, కారు నడిపించేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారి సందేహాలకు ఏసీపీ చక్కగా సమాధానాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 100 మంది హాస్పిటల్ సిబ్బందితోపాటు ఒమేగా హాస్పిటల్ వైద్యులు డాక్టర్ చైతన్య, డాక్టర్ ప్రమీల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక కార్యకర్తను - బడుగుల సేవకున్ని అందుబాటులో ఉంటా ఆశీర్వదించండి

## - కుట్టు మిషన్ గుర్తుకు ఓటు వేయండి - ఎల్బీనగర్ స్వతంత్ర అభ్యర్థి డా. వీర భోగ వసంత రాయలు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్:డెబ్బై సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో బడుగు బలహీనవర్గాలకు చట్ట సభల్లో సరైన గుర్తింపు దక్కడం లేదని, సామాన్యుడు చట్టసభల్లో అడుగు పెట్టే ఆస్కారం లేకుండా పోయిందని బడుగుల్లో పెద్దలు, పేదలు ఉన్నారని బడుగుల్లో ఉన్న సామాన్యుడు సైతం చట్ట సభలకు వెళ్లాల్సిన అవసరం ఉందని అందుకోసం సామాన్యుడిగా, సామాజిక కార్యకర్తగా, బడుగుల సేవకుడిగా మీ ముందుకు వస్తున్నాను తనను ఆశీర్వదించి సేవ చేసే భాగ్యం కల్పించాలని ఎల్బీనగర్ నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి డా. వీర భోగ వసంత రాయలు కోరారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న వసంత రాయలు సోమవారం ఎల్బీనగర్ చౌరస్తాలోని శ్రీ కాంతాచారి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం తన ఎన్నికల చిహ్నమైన కుట్టు మిషన్ గుర్తుకు సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా డా. వసంత రాయలు మాట్లాడుతూ అధికారం అందరి సొత్తు కాదని రాజ్యాధికారం మన అందరి హక్కు అని అందుకోసం సామాన్యుడు సైతం చట్ట సభలకు వెల్లేలా ఎల్బీనగర్ ప్రజలు సామాన్యుడినైన తనను ఆశీర్వదించి కుట్టు మిషన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. అందరికి సమాన హక్కులని, ఎవ్వరు ప్రత్యేకం కాదన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని యువతకు ఉపాధి కల్పించడం కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఎల్బీనగర్ ప్రాంతంలో కేంద్రీయ సైనిక్ నవోదయ పాఠశాలల ఏర్పాటు కోసం ముందుకు సాగుతానని వసంతరాయలు పేర్కొన్నారు. ఇండ్లు లేని పేదలందరికి ఇళ్లు నిర్మించి ఇచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో కబ్జాలకు గురైన భూములను పేదలకు పంచే కార్యక్రమాన్ని చేపడతానని, బడుగుల సేవకున్ని సామాన్యున్ని తనను ఆశీర్వదించి కుట్టు మిషన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని డా. వసంతరాయలు విజ్ఞప్తి చేశారు.

# షేక్‌పేటలో అక్బరుద్దీన్ ఒవైసీ ప్రచారం

## జూబ్లీహిల్స్ ఏఐఎంఐఎం మహ్మద్ రషీద్ ఫరాజుద్దీన్‌కి మద్దతుగా ప్రచారం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; జూబ్లీహిల్స్ లో ఏఐఎంఐఎం ని గెలిపించాలని ఏఐఎంఐఎం ఫ్లోర్ లీడర్ హబీబ్–ఇ–మిల్లత్ జనాబ్ అక్బరుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఏఐఎంఐఎం మహ్మద్ రషీద్ ఫరాజుద్దీన్ కి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. యొక్క గ్రాండ్ రోడ్ షో షేక్పేట్ డివిజన్లోని పారామౌంట్ హిల్స్ గేట్ నంబర్ 1 నుండి పబ్లిక్ మీటింగ్ ఆడమ్స్ హోటల్ పక్కన ఉన్న ఆదిత్య నగర్ కమాన్ వద్ద నిర్వహించారు. జూబ్లీహిల్స్ లో గతం లో రెండవ స్థానం సంపాదించని, ఈ సారి వంద శాతం గెలువాలన్నారు. ఏఐఎంఐఎం వున్నా చోట అభివృ్ఎద్ధి సాధ్యమని, జూబ్లీహిల్స్ ఏఐఎంఐఎం మహ్మద్ రషీద్ ఫరాజుద్దీన్ కి మద్దతుగా ఇచ్చి గెలిపించాలన్నారు.

# ప్రచారంలో జోష్ పెంచిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ .జి . వి వెన్నెల గద్దర్ ప్రత్యర్థులను ఓడించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలన గూర్చి,ప్రస్తుత అభ్యర్థి చేసిన అభివృ్ఎద్ధి వివరిస్తూ ప్రచారంలో జోష్ పెంచారు. ఈరోజు వార్డ్ 3 లోని బరేర్స్ లైన్, అంబేద్కర్ నగర్,క్లాసిక్ గార్డెన్ గల్లీ, బాలమ్ రాయ్ బస్తీ, తదితర ప్రాంత ప్రజలను కలుసుకొని ' ఈ ఎన్నికల్లో నాకు అవకాశం ఇస్తే కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృ్ఎద్ధి కోసం ఐక్యంగా ముందుకు సాగుతానని, నియోజకవర్గ అభివృ్ఎద్ధి కి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి, కనీస మౌళిక సదుపాయాలు లేని ప్రాంతాలకు మెరుగైన సదుపాయాలు కల్పించి, కంటోన్మెంట్ ప్రాంతం లో రోజు వారి తాగు నీటి సరఫరా వ్యవస్థ ను పునరుద్ధరించి కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలువుతానని చెప్పారు ఈ ప్రచారంలో హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ 6 స్కిం ల గూర్చి వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.

# ప్రచారంలో చూసుకు పోతున్న మహ్మద్ రషీద్ ఫరాజుద్దీన్

## జూబ్లీహిల్స్ ఏఐఎంఐఎం అభ్యర్థి మహ్మద్ రషీద్ ఫరాజుద్దీన్ ప్రచారం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; ఆశీర్వదించండి, అభివృ్ఎద్ధి చేసి చూపిస్తా అని జూబ్లీహిల్స్ ఏఐఎంఐఎం అభ్యర్థి మహ్మద్ రషీద్ ఫరాజుద్దీన్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ లో పలు ప్రాంతాల్లో నిర్వహించిన ప్రచారం లో స్పందన వస్తుంది. అన్ని వర్గాల ప్రజలు తనకు మద్దతు పలుకుతున్నారని పేర్కొన్నారు.



కాప్రా, మేజర్‌న్యూస్ : ఉప్పల్ నియోజకవర్గం బీ ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి గారి గెలుపు కొరకు చర్లపల్లి డివిజన్ లోని జేకే కాలనీ,న్యూ విరాట్ నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ గారు. ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ పార్టీ మేనిఫెస్టో మరియు కేసీఆర్ గారు చేసిన అభివృ్ఎద్ధిని ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు,మహిళలు,బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# కుషాయిగూడ మార్కెట్‌లో ఎంపీఆర్ ప్రచారం



కాప్రా, మేజర్‌న్యూస్ : కుషాయిగూడ మార్కెట్ లో ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. మార్కెట్ లో ఇటు కొనుగోళ్లదారులతో పాటు అమ్మకందారుల కష్టాలు, బాధలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. అక్కడున్న ఇబ్బందులను విన్న పరమేశ్వర్ రెడ్డి... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కుషాయిగూడ మార్కెట్ ను మోడల్ మార్కెట్ గా కార్పోరేటర్ స్థాయిలో డెవలప్ చేస్తానని హామీ ఇచ్చారు. సామాన్యుడి స్వరంగా ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని... మీకు ఏ కష్టం వచ్చినా నేను అందుబాటులో ఉంటానని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కవాడిగూడలో 'అంజన్' ప్రచారం



దేవి ప్రసాద్‌బాగ్, తాళ్ళబస్తీ,అడవయ్య నగర్‌కాలనీ, బ్యాంక్ కాలనీ,ఫూల్‌బాగ్ ఫేజ్1,ఫేజ్2,దేవీప్రసాద్ కాలనీ,తాళ్ళబస్తీ.. కవాడిగూడ డివిజన్‌లో ముషీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్ ఇంటింటిప్రచారం చేసారు. కాంగ్రెస్‌కు ఓటువేసి తనను గెలిపించాలని అంజన్‌కుమార్ యాదవ్‌కోరారు. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# ప్రభుత్వ పథకాలే గెలుపునకు నాంది

● కాంగ్రెస్ అంటేనే కర్ఫ్యూలు ● బిజెపి అంటే మతకల్లోలాలు ● రాష్ట్రానికి సీఎం కేసీఆర్ శ్రీరామరక్ష ● ప్రగతి కావాలంటే బిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించండి ● ఫతేనగర్‌లో ప్రజా ఆశీర్వాద ర్యాలీలో. పాల్గొన్న టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు





కూకట్ పల్లి మేజర్ న్యూస్, ఫతేనగర్ డివిజన్ నుంచి తరలివచ్చిన బిఆర్ఎస్ శ్రేణిలను చూస్తుంటే కెసిఆర్ సీఎం గా కావడం అవడం ఖాయంగా కనిపిస్తుందని కూకట్ పల్లి నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృ్యాఎష్ణారావు అన్నారు. కూకట్ పల్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృ్యాఎష్ణారావు, ఫతేనగర్ లోని పండాల సతీష్ గౌడ్ తో కలిసి ప్రజా ఆశీర్వాద ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పదేళ్ల కాలంలో జరిగిన అభివృ్యాఎద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా పాదయాత్రలో మహిళలు అడుగడుగునా మంగళ హారతులతో నిరాజనాలు పలికారు.. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మాధవరం కృ్యాఎష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలే తన గెలుపుకు దోహదపడతాయని అన్నారు. ఒకప్పుడు ఫతేనగర్ లో మంచినీళ్లు లేక డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంటూ.. వర్షం వస్తే రోడ్లు బురదమయం అయ్యేవని అన్నారు. కానీ నేడు ఆ పరిస్థితి పూర్తిగా మారిందని 400 కోట్ల రూపాయలతో ఎస్టిపి ప్లాంట్ నిర్మాణం గల్లీ గల్లీకి సిసి రోడ్లు, 24 గంటలు విద్యుత్ అందించి అత్యధికంగా కార్మికులు నివసించే ఫతేనగర్ లో నేడు పూర్తిస్థాయిలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దామని అనడంలో సందేహం లేదని అన్నారు. 60 ఏళ్లుగా కానీ ఈ పనులు కేవలం 10 ఏళ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ సహాయ సహకారాలతో చేసి చూపించామని తెలిపారు. నేడు కాంగ్రెస్ పార్టీ పలుకుతున్న ప్రగల్భాలు ప్రజలు నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గతంలో కాంగ్రెస్ పాలనలో విద్యుత్ కోతలతో పరిశ్రమలు రైతులు అల్లాడిపోయేవారని నేడు కర్ణాటక రాష్ట్రంలో జరుగుతున్న దుస్థితి మళ్ళీ తెలంగాణ రాష్ట్రంలో తెచ్చుకోవద్దని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అంటేనే కొట్లాట, బిజెపి మతల్లోల పార్టీ ప్రశాంతంగా ఉన్న హైదరాబాద్ నగరాన్ని విచ్చినం ఈ రెండు పార్టీలను తరిమికొట్టాలని అన్నారు. రాష్ట్రానికి సీఎం కేసీఆర్ శ్రీరామరక్ష లాంటి వారిని తెలిపారు. ప్రగతిగా ఉంటే మరోసారి టిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. అందుకనే అభివృ్యాఎద్ధికే ఓటు వేయాలని రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను అఖండ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుద్దామని తెలిపారు.

## సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం : ఎమ్మెల్యే కేపీ వివేకానంద

గాజులరామారం మేజర్ న్యూస్ : ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాం.. ప్రతి పనిని పూర్తి చేశాం. స్వరాష్ట్రాన్ని సంపూర్ణంగా తీర్చిదిద్ది దేశానికే ఆదర్శంగా మార్చాం. ఎన్నో సంక్షేమ పథకాల అమలుతో పేదల జీవితాల్లో వెలుగులు నింపాం. అధికారమే పరమావధిగా ప్రతిపక్షాలు నీతిమాలిన రాజకీయాలు చేస్తుంటే సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం 125 గాజుల రామారం డివిజన్ వీనస్ ఎన్క్లేవ్ లో జరిగిన ఎన్నికల ప్రచారంలో సదాశివరెడ్డి, వారి మిత్రబృ్యాఎందం ఎమ్మెల్యే కేపీ వివేకానంద సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత నగర శివారు ప్రాంతాల అభివృ్యాఎద్ధి మరింత వేగవంతం అయిందన్నారు. గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని కాలనీలు, బస్తీలలో మౌలిక వసతులైన సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి సౌకర్యాలను కల్పించామన్నారు. ఎన్నికల అనంతరం అభివృ్యాఎద్ధిని కొనసాగించేందుకు ముచ్చటగా మూడవసారి మూడవ నెంబర్ పై ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. దీన్ దయాల్, విజయలక్ష్మి దేవి, రాహుల్, తిరుపతి రెడ్డి, డామినిక్స్, రాజశేఖర్



రెడ్డి, ప్రసాద్, రేఖ, సంధ్యారాణి, చంద్రాలతో పాటు 50 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, కమలాకర్, నవాబ్, తెలంగాణ సాయి, చిన్న చౌదరి, సురేష్, శ్రీనివాస్ రావు, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ విస్మరించిన హామీలన్నీ నెరవేరుస్తాను : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : గత ఎన్నికల్లో జగద్గిరిగుట్టకు బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయ్యిందని, జగద్గిరిగుట్టకు బస్ డిపో ఇస్తానని, జూనియర్ కాలేజ్ తో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తామని బీఆర్ఎస్ పార్టీ నాయకులు హామీ ఇచ్చి, ఇప్పటికీ నెరవేర్చలేదని, తాను ఎమ్మెల్యేగా గెలిచాక బస్ డిపోతో పాటు బీఆర్ఎస్ విస్మరించిన హామీలన్నీ నెరవేర్చి, జగద్గిరిగుట్టను అన్ని విధాలుగా అభివృ్యాఎద్ధి చేస్తానని బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ హామీ ఇచ్చారు. సోమవారం జగద్గిరిగుట్ట డివిజన్ లోని శివనగర్, శిరిడి హిల్స్, కూనమహాలక్ష్మి నగర్, రాజీవ్ గృ్యాఎహకల్పలో కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ స్థానిక బీజేపీ నేతలతో కలిసి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన జరగబోయే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పేదలందరికీ ఇండ్లతో పాటు రేషన్ కార్డులు, పెన్షన్లు ఇప్పించే బాధ్యత తనదేనని తెలిపారు. బిజెపి అధికారంలోకి వస్తే ఉజ్వల యోజన కిందట ప్రతి ఏడాది నాలుగు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి యూపీఎస్సీ తరహాలో ఉద్యోగ నియామకాలు చేస్తామని తెలిపారు. అనంతరం పలు కాలనీల నుండి వివిధ పార్టీలకు చెందిన యువకులు పెద్ద ఎత్తున శ్రీశైలం గౌడ్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జెకె శేఖర్ యాదవ్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు వున్నారెడ్డి తో పాటు పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యూసుఫ్ గూడాలో మాగంటి మద్దతుగా ప్రచారం

### యూసుఫ్ గూడా కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచరం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ అభివృ్యాఎద్ధి కి శక్తీ వంచన లేకుండా కృ్యాఎషి చేస్తున్న జూబ్లీహిల్స్ ఎంఎల్ఏ మాగంటి గోపినాధ్ ని మరల మూడో సారి ఓటు వేసి గెలిపించాలని యూసుఫ్ గూడా కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్ పేర్కొన్నారు. సోమవారం యూసుఫ్ గూడా డివిజన్ శ్రీ కృ్యాఎష్ణ నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అప్పుడు అందుబాటులో ఉండే మాగంటి నింగెలిపించాలని కోరారు. కార్యక్రమం లో యూసుఫ్ గూడా కంటెస్టెడ్ కార్పొరేటర్ సురేంద్ర యాదవ్, పార్టీ నాయకులూ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివకేశవులకు ప్రీతికరమైన మాసం కార్తీకమాసం

### కె.యం.ప్రతాప్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కార్తీక మాసంతో సమానమైన మాసం, సత్యయుగంతో సమానమైన యుగ ము, వేదములతో సమానమైన శాస్త్రము, గంగానదితో సమానమైన తీర్థం లేదని, శివకేశవులకు ప్రీతికరమైన మాసం కార్తీకమాసం పరమును మోక్షమును కలిగిస్తుందని కె.యం.ప్రతాప్ అన్నారు. సోమవారం శెట్టిబలిజ యువజన సంఘం వారు 128 చింతల్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి కాలనీలో ఏర్పాటు చేసిన శెట్టిబలిజ వనభోజన మహోత్సవ కార్యక్రమానికి, వారి యొక్క ఆహ్వానం మేరకు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం.ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్ గౌడ్ లు ముఖ్య అతిథులుగా విచ్చేసారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు, కుబులాపూర్ నియోజకవర్గ శెట్టిబలిజ సంఘం అధ్యక్షులు గండిపోయిన శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పిచేటి సత్యనారాయణ, అధ్యక్షులు సింహాచలం, మాజీ అధ్యక్షులు సుబ్రమణ్యం, మాజీ కార్యదర్శి వీరంశెట్టి, కోశాధికారి కట్టా సత్యనారాయణ మూర్తి, ఉపాధ్యక్షులు వాసంశెట్టి నాగరాజ్, కార్య నిర్వహణ అధ్యక్షులు ఈల్లా నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి కొప్పిశెట్టి శ్రీనివాస్, వీరపల్లి వెంకటేశ్వరరావు, గొంగేటి శ్రీనివాస్ మట్టపర్తి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్‌ను అభివృద్ధి చేస్తా..ఆదరించండి

### - సికింద్రాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగ పాణి



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృ్యాఎద్ధి చేస్తానని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగా పాణి అన్నారు. అడ్డగుట్ట డివిజన్ లోని నార్త్ లాలగూడ, కట్టెలామండి, హనుమాన్ టెంపుల్, లిల్లీ మోడల్ హై స్కూల్, శేష్ పహాడ్, శాంతి నగర్ వాటర్ ట్యాంక్,ఎస్ ఎఫ్ స్కూల్ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా బీజేపీ అభ్యర్థి మేకల సారంగా పాణి మాట్లాడుతూ..పదేళ్లుగా సికింద్రాబాద్ ను పాలించిన స్థానిక ఎమ్మెల్యే ఈ నియోజకవర్గమును అభివృ్యాఎద్ధి చేయటంలో విఫలం చెందాడని తెలిపారు. బిజెపి కి ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుంది అని పేర్కొన్నారు. నియోజకవర్గం లో ఏ బస్తీ నీ కూడా అభివృ్యాఎద్ధి చేయలేని సిట్టింగ్ ఎమ్మెల్యే ను మళ్ళీ గెలిపిస్తే మరో ఐదేళ్లు మోసపోతారు అని పేర్కొన్నారు. బిజెపి కేంద్రంలో అనేక ప్రజా అభివృ్యాఎద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. దేశ వ్యాప్తంగా మోడీ గాలి వీస్తోందని, తెలంగాణలో బిజెపి సీఎం అభ్యర్థిని ప్రకటించిన ఘనత బిజెపి, మోడీ దే నని పేర్కొన్నారు.

# మాయమాటలకు మోసపోవద్దు

● కాంగ్రెస్, బిజెపి నాయకుల అబద్ధం ప్రచారాలను తిప్పి కొట్టాలి

● ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు మరోసారి ఆశీర్వదించాలని కోరిన కుమారుడు మాధవరం సందీప్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కాంగ్రెస్ బిజెపి నాయకులు చెప్పే మాయమాటలను విని ప్రజలు మోసపోవద్దని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషి చేశారని కూకట్ పల్లి నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కృష్ణారావు కుమారుడు మాధవరం సందీప్ రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావుకు మద్దతుగా బాలానగర్లో తనయుడు సందీప్ రావు, ఓల్డ్ బోయిన్పల్లి లో మాధవరం కృష్ణారావు సతీమణితో సహా కుమార్తె కోడలు కుటుంబ సభ్యుల ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వచ్చి మాయమాటలు చెప్పి మోసం చేసే వారిని నమ్మొద్దని అన్నారు. 50 ఏండ్ల పాలనలో కాంగ్రెస్ ప్రజలకు చేసిందేమి లేదని అన్నారు. ప్రజలను వంచించిసర్వనాశనం చేసిందని ఆరోపించారు. తెలంగాణ ప్రజలతో బీఆర్ఎస్ది పేగు బంధమని, కాంగ్రెస్ది అధికారం కోసం అహంకారమని స్పష్టం చేశారు. కాంగ్రెస్కు పెట్టే గుణం లేదని, అధికారకాంక్ష మాత్రమే ఉందని మండిపడ్డారు. పచ్చబడ్డ తెలంగాణను ఆగం కానివ్వద్దని ప్రజలను కోరారు. ఎన్నికలు ఉన్నాయని ఇతర పార్టీల వాళ్లు అది ఇస్తాము అది ఇస్తామని వచ్చి మాటలు చెప్పి పోతారని, కానీ ప్రజలకు వారు ఏమీ చేయరని విమర్శించారు. ఒక్క ఓటు వేసి మాధవరం కృష్ణారావును గెలిపిస్తే వచ్చే ఐదేండ్లు ప్రజల సేవ చేసుకుంటూ ఉంటారని, అందరూ ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

# ఆర్కేపురంలో మౌలిక వసతుల కల్పన సబితా ఇంద్రారెడ్డి ఘనతే

ఎల్బి నగర్, మేజర్ న్యూస్: : ఆర్కేపురం డివిజన్లోని ప్రతి కాలనీ, బస్తీలో మౌలిక వసతుల కల్పనకు మంత్రి సబితాఇంద్రారెడ్డి చిత్తశుద్ధితో కృషి చేశారని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల ఆరవిందశర్మ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్నగర్లో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో మంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలు వివరిస్తూ కారు గుర్తుకు ఓటెయ్యాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా అరవింద్ శర్మ మాట్లాడుతూ నియోజకవర్గంలో కాలనీ, బస్తీ అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశారని చెప్పారు. అయిదు సంవత్సరాల కాలంలోనే ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టి ఆర్కేపురంను ఆదర్శంగా తీర్చిదిద్దారని చెప్పారు. కాలనీల్లో ప్రధాన సమస్యలపైనే కాకుండా మౌలిక వసతుల కల్పనపై కూడా ప్రత్యంగా దృష్టిసారించారని ఆయన అన్నారు. విద్య, వైద్య రంగాలకు ప్రాముఖ్యతను కల్పిస్తూనే సంక్షేమ కార్యక్రమాల్లో నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలిపినట్లు పేర్కొన్నారు. ఎక్కడ కూడా నిధుల విషయంలో రాజీపడకుండా అభివృద్ధికి పెద్దపీట వేశారని చెప్పారు. రానున్న కాలంలో మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టేందుకు



ప్రణాళికలను సిద్ధం చేశారని, ప్రజలు మరోసారి అవకాశం కల్పించి అభివృద్ధి కోరకై కారు గుర్తుకు ఓటెసి సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొడుగు శ్రీనివాస్, దుబ్బాక శేఖర్, మహ్మద్ షఫీ తదితరులు ఉన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటా ఆశీర్వదించండి - ఎన్విఎస్ఎస్ ప్రభాకర్



ఉప్పల్ మేజర్ న్యూస్ : ప్రజలకు అందుబాటులో ఎల్లప్పుడూ ఉండే తనను ఉప్పల్ ప్రజలు ఆశీర్వదించి మరో మారు ఎమ్మెల్యేగా గెలిపించాలని ఉప్పల్ బిజెపి అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ కోరారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో నిరంతరం కృషి చేస్తానన్నారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాలకు కొత్త అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణం చేయిస్తానని ప్రభాకర్ ప్రజలకు హామీ ఇస్తున్నారు. కొత్త డ్రెయినేజీ విధానం నిర్మాణం కావాలంటే కనీసం వెయ్యి కోట్లు అవసరమౌతాయి. వాటిని కేంద్రం నుంచి సాధించి ఉప్పల్ రూపురేఖలు మార్చే బాధ్యత నాదీ అని ప్రభాకర్ హామీ ఇస్తున్నారు. చిల్కానగర్ డివిజన్ లోని మండే మార్కెట్ ఆంజనేయస్వామి ఆలయంలో సోమవారం ప్రభాకర్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బీరప్ప గడ్డ, ప్రశాంత్ నగర్, బ్యాంక్ కాలనీ, ఇందిరా నగర్, అంబేద్కర్ నగర్ ,కళ్యాణ్ పూరి, లో ప్రభాకర్ పాదయాత్ర చేపట్టారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, మాటలు నమ్మి ఆ పార్టీలకు ఓటు వేస్తే అభివృద్ధి శూన్యం అవుతుందన్నారు. అనంతరం రామంతపూర్ డివిజన్ లో రామ్ శంకర్ నగర్ లో ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీ వాణి వెంకట్రావు తో కలిసి ప్రచార నిర్వహించారు. పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

# నెలలు నిండకుండానే జన్మించిన ( ప్రీమెచ్యూర్) ఫైటర్ ట్విన్స్ యొక్క అసాధారణ ప్రయాణపు విజయాన్ని వేడుక చేసిన రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్

హైదరాబాద్, మేజర్ న్యూస్: స్థిరత్వం, వైద్య నైపుణ్యం యొక్క అసాధారణ కథలో, రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్స్ ఆరోగ్యకరమైన ఎన్ఐసియూ గ్రాడ్యుయేట్లుగా ఎదిగే క్రమంలో వీరోచిత పోరాటం చేసిన, నెలలు నిండకుండానే పుట్టిన ట్విన్స్ యొక్క విజయగాథను గర్వంగా పంచుకుంటుంది. గర్భాశయం లో సమస్యలు వున్నప్పటికి , ట్విన్స్ తో గర్భం దాల్చిన 28 ఏళ్ల తల్లిని నాందేడ్ నుండి రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్, నానక్ రామ్ గూడా, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, హైదరాబాద్ కు ఆమెకు 26 వారాల గర్భధారణ సమయంలో రిఫర్ చేశారు, ఈ ఫలితంగానే ఆమెకు ప్రసవం చేయటం జరిగింది. అయితే ఆమెకు వున్న సమస్యను మరింత క్లిష్టతరం చేయడానికి, ఈ ట్విన్స్ తల్లిదండ్రులు అప్పటికే హృదయ విదారక రీతిలో గర్భస్రావంతో బాధపడ్డారు. డాక్టర్ పూజిత దేవి సూరనేని నేతృత్వంలోని మా ప్రసూతి బృందం తీవ్రమైన సంకట స్థితిని ఎదుర్కొంది. ఈ కవలలో మొదటి శిశువు పెరీనియం పై ఉండటం మరియు స్టెరాయిడ్ సైకిల్ను



పూర్తి చేయడానికి లేదా పరిస్థితి యొక్క ఆవశ్యకత కారణంగా మెగ్నీషియం సల్ఫేట్ను అందించడానికి సమయం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు.

# ఎన్ఎఫ్‌సి ఉద్యోగుల మద్దతు కోరిన ఎంపీఆర్



ఉప్పల్ మేజర్ న్యూస్ : ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి ఎన్ ఎఫ్ సి ఉద్యోగులను కలిసి వారి మద్దతును కోరారు, నవంబర్ 30 వ తారీకు జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని వారికి విజ్ఞప్తి చేశారు, ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పాటు చేసిన ప్రతిష్టాత్మక సంస్థల్లో ఎన్ ఎఫ్ సి ఒకటి అని తెలిపారు ఇక్కడ పని చేసే ఉద్యోగులు అంతా ఈ దేశం కోసమే ఆలోచిస్తారు అని అన్నారు ఇప్పుడు వచ్చిన ఎన్నికల్లో మీరే పెద్ద మనసుతో ఆలోచించి, కాంగ్రెస్ పార్టీని దీవించాలని కోరారు. తెలంగాణ వచ్చాక బీజేపీ, బీఆరెస్ లకు ఛాన్స్ ఇచ్చారు... ఒక్కసారి కాంగ్రెస్ కు అవకాశం ఇస్తే మీ సేవకుడిగా పనిచేస్తా అని అన్నారు15-20 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా ఏనాడు రూపాయి అవినీతి మరకలేదని, దీన్ని కూడా పరిగణలోకి తీసుకోవాలని కోరారు. తమ అమూల్యమైన ఓటును హస్తం గుర్తుకు వేసి తనను ఎమ్మెల్యే గెలిపియాలని వారిని అభ్యర్థించారు

# కాంగ్రెస్ పార్టీకి ప్రజల ఆశీర్వదాం

## ఎంఐఎం పార్టీ దౌర్జన్యాలకు పాల్పడుతుంది

## ప్రజల అండ మాకుంది - కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: బీజేపీ, బీఆర్ఎస్ , ఎంఐఎం లు ఒక్కటేనాని ప్రజలు గుర్తిస్తూ కాంగ్రెస్ పార్టీని విశేషంగా ఆదరిస్తున్నారని మలక్పేట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ అక్బర్ అన్నారు. సోమవారం సైదాబాద్ డివిజన్ లోని ఎల్సిహెచ్, 2 కాలనీ, 3 కాలనీ, సైదాబాద్ , వాటర్ ట్యాంక్, లోకాయుక్త కాలనీ, జయ నగర్ కాలనీ, ఎస్బిహెచ్ కాలనీ, కాలనీ లో పాదయాత్ర నిర్వహించారు. కాలనీ లు, బస్తీ లలోని ప్రజలను ఇంటింటికి వెళ్లి పలుకరిస్తూ ఈ సారి కాంగ్రెస్కు అవకాశం కల్పించాలని కోరారు. నియోజకవర్గంలో గతం లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధే కనిపిస్తుందని, ఎంఐఎం అభివృద్ధి ని పూర్తిగా విస్మరించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే మా పేదలకు సహాయం అందుతుందంటూ బస్తీ వసూలు కాంగ్రెస్ కు జై కొడుతున్నారని అక్బర్ అన్నారు.ఈ సందర్భంగా అక్బర్ మాట్లాడుతూ డివిజన్ లో రెండు రోజులుగా పాదయాత్ర చేస్తున్నానని ప్రజలు సమస్య లు ఏకరువు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అక్బర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ ను చూసి ఎంఐఎం ఓర్వలేక పోతుందని ఆరోపించారు. మేము ఎక్కడ ప్రచారం చేస్తుంటే అక్కడ తమ అధికార బలం తో అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు, రాత్ర వేళలో విద్యుత్ సర్వరాను నిలిపివేస్తున్నారని, మేము ప్రచారం చేసుకోకుండా ఉండేలా చేసేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ఎంఐఎం కు ఓటమి భయం పట్టుకుందని, దీనితో తమ పై దావర్జ్న్యాలు, దాడులు, అడ్డంకులు సృష్టిస్తున్నారని, మున్ముందు తమను అడ్డుకోవడం కోసం ఇంకా ఎన్నో ప్రయత్నాలు చేస్తారని అనుమానం ఉందని, దేనికి బయపడమని, ప్రజల ఆశీర్వదం తమకు ఉందని అన్నారు. ఈ సమావేశం లో డివిజన్ అధ్యక్షులు చక్రపాణి, సీనియర్ నాయకులు గంట కృష్ణ, మదనబాబు తదితరులు పాల్గొన్నారు.

# కోలుకోవటంలో సాధికారత

## - ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం శస్త్రచికిత్స తర్వాత దీర్ఘకాలిక పరిస్థితులను నిర్వహించడం - డాక్టర్ అర్చన ప్రభాకర్, హెడ్-క్లినికల్ క్వాలిటీ, మెడిబడ్డీ కన్సల్టెంట్ ఫ్యామిలీ ఫిజిషియన్

హైదరాబాద్, మేజర్ న్యూస్: శస్త్రచికిత్స తర్వాత మధుమేహం వంటి దీర్ఘకాలిక పరిస్థితులను నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను, ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం మిమ్మల్ని మీరు ఎలా శక్తివంతం చేసుకోవచ్చో డాక్టర్ అర్చన ప్రభాకర్, హెడ్-క్లినికల్ క్వాలిటీ, మెడిబడ్డీ కన్సల్టెంట్ ఫ్యామిలీ ఫిజిషియన్, వెల్లడించారు. కొన్నిసార్లు శస్త్ర చికిత్స బ్లాక్ చేయబడిన ధమనులు, ఊబకాయం లేదా డయాబెటిక్ ఫుట్ వంటి దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారాలను అందిస్తుంది. ఇది ప్రమాదాలను తగ్గించడంలో మరియు ఆరోగ్య స్థితిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది, దీర్ఘకాలిక పరిస్థితులను నిర్వహించడంలో గేమ్-ఛేంజర్గా మారుతుంది మరియు మీ ఆరోగ్యంపై నియంత్రణను తిరిగి పొందే అవకాశాన్ని అందిస్తుంది. దీర్ఘకాలిక పరిస్థితులను, ముఖ్యంగా శస్త్రచికిత్స అనంతర నిర్వహణ యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యమైనది. తమ పునరుద్ధరణ ప్రయాణంలో వ్యక్తులను శక్తివంతం చేయడానికి ముఖ్యమైన దశలు ఉన్నాయన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటా కార్యకర్తలా పనిచేస్తా

**● అభివృద్ధికి నోచుకోని జూబ్లీహిల్స్ ● ప్రచారంలో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజహరుద్దీన్, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నవీన్ యాదవ్**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ అభివృద్ధి కి శక్తీ వంచన లేకుండా కృాషి చేస్తానని జూబ్లీహి ల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజహరుద్దీన్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ లో వెంగళరావు నగర్ డివిజన్ లో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నవీన్ యాదవ్ తో కలిసి ప్రచారం చేసారు. నవీన్ ప్రచారం కి రావడం తో ప్రాంతమంతా ఒక్క సారిగా సందడి ఏర్పడింది. ఈ సందర్భంగా ప్రజలను కలుస్తూ అందరితో కలిసి పనిచే స్తానని, క్రికెట్ కెప్టెన్ గా టీం ని నేర్పుతో ఎలా ముందుకు తీసుకెళ్లాలో నాకు తెలుసని, అక్కడ 11 మంది ఉంటారు, అక్కడ నేను కెప్టెన్ ని, కానీ ఇక్కడ నాకు జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో అందరూ కి ఒక్క కార్యకర్తగా పని చేస్తానని, అలాగే సంవత్సరానికి 365 రోజులు మీకు అందుబాటులో ఉండి, సేవ చేసే భాగ్యం కల్పించాలని, కాంగ్రెస్ జూబ్లీహిల్స్ నియోజక వర్గానికి అభ్యర్థి మహమ్మద్ అజరుద్దీన్ అన్నారు. ఇక్కడ గత తొమ్మిది సంవత్సరాల నుంచి బారాస ప్రభుత్వం చేసిన అభివృాఎద్ధి భూతద్దంలో చూపిస్తున్నారు తప్ప, నిజంగా అభివృాఎద్ధి అనేది శూన్యమని. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన దళిత బంధు, బీసీ బందు అన్ని బంధువుల వెనకాల ఒక కమిషన్ బందు అనేది ఉందని ప్రజలు గ్రహించాలని అన్నారు. నేను మీకు కాంగ్రెస్ హై కామాండ్ ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీ సూత్రాలను కచ్చితంగా అమలుచేసి జూబ్లీహిల్స్ ప్రజల మణులు పొందుతానని, రాబోయే రోజుల్లో దేశానికి ఒక ఆదర్శంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం నిలిపిస్తానని అన్నారు. అక్క చెల్లెలు సోదర సోదరీమణులకు అందరికీ ఎల్లకాలం నేను అందుబాటులో ఉంటానని, నన్ను కాంగ్రెస్ పార్టీని అభ్యర్థిని ఒక్కసారి ఓటు వేసి గెలిపిస్తే, అందరిని సోదర భావంతో, కులమత అతీతంగా పనిచేస్తానని తెలిపారు. రెండో తారీకు నుంచి ప్రతి రోజు, ప్రతి వీధి, ప్రతి బస్తీ, ప్రతి కాలనీలో పాదయాత్ర చేసి కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ సూత్రాలను ప్రజలలో తీసుకెళ్తా అని చెప్పారు. మహిళలకు అభ్యర్థిస్తూ అన్నిట్లో మీరు కాంగ్రెస్ కి ముందు ఉండి నడిపించాలని నవీన్ యాదవ్ కోరారు.

# గుడిమల్కాపూర్‌లోని బాలాజీనగర్ కాలనీలో పర్యటించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ సోమవారం గుడిమల్కాపూర్‌లోని బాలాజీనగర్ కాలనీలో పర్యటించి, ఎన్నికల ప్రచారం నిర్వహించి,ఓటర్లనుకల్సి వచ్చే ఎన్నికల్లో మజ్లీస్ పార్టీకే ఓటువేసి,తనను మరోసారి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధులు ప్రత్యేకంగా ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌ను శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. తాను కార్వాన్ ఏమ్మెల్యేగా నియోజకవర్గంలోని అన్ని బస్తీల్లో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, ప్రభుత్వ పథకాల్లోకూడ కుల,మతాలకు అతీతంగా అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పించి,వారికి తగిన సహకారం అందించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు,పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యావంతుడు ఎమ్మెల్యే అభ్యర్థి కె.పి.వివేకానంద గెలుపు ఖాయం

**కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్**

కొంపల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ లో అందరికీ అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృాఎద్ధి కోసం పరితపించే నాయకుడు, విద్యావంతుడు, యువకుడు కేపీ. వివేకానంద ముచ్చటగా మూడవసారి ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని, భారీ మెజార్టీ సాధించే వైపుగా నియోజ కవర్గంలో నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలువునిచ్చారు. ఇటీవల బిఆర్ఎస్ పార్టీలో చేరిన సీనియర్ నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సన్మాన సభ కార్యక్రమాన్ని సోమవారం బహదూర్ పల్లిలోని మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఇతర ప్రజా ప్రతినిధులు విచ్చేసి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ పార్టీ తెలంగాణ అధ్యక్ష పదవికి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరడం బిఆర్ఎస్ పార్టీకి మరింత బలాన్ని చేకూరిచిందన్నారు. వారి రాజకీయ అనుభవంతో రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృాఎద్ధి, సంక్షేమంలో అగ్రపథాన నిలువుతామ



న్నారు. సీనియర్ నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ చేరికతో తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు. అనంతరం కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గత తొమ్మిదిన్నరేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన అభివృాఎద్ధి, సంక్షేమం నేడు దేశానికే దిక్సూచిగా మారాయన్నారు. రాష్ట్రంలోనే అన్ని కులాల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలతో రాష్ట్రంలోని బడుగు, బలహీనవర్గాల ప్రజలు ఆర్థికంగా బలోపేతమయ్యారన్నారు. అంతకముందు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సన్మాన కార్యక్రమానికి చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయం నుంచి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు దాదావు 200 మంది భారీ బైక్ ర్యాలీ నిర్వహించి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చినంగి వెంకటేశం ముదిరాజ్, మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, యువజన నాయకులు, కో ఆప్షన్ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ముదిరాజ్ కులబాందవులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి పాలనను తరిమికొడదాం ఇంటి పార్టీ కాంగ్రెస్‌ని గెలిపించుకుందాం

**యువత విద్యార్థులు మహిళలకు ఉద్యోగ రంగాలలో అవకాశం కలిపించడమే నా ఏజెండా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్**





కూకట్ పల్లి మేజర్ న్యూస్, యువత విద్యార్థులు మహిళలకు ఉద్యోగ రంగాలలో అవకాశం కలిపించడమే నా ఏజెండా అని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆల్విన్ కాలనీ డివిజన్లో భవ్యస్ తులసి వనం గేటెడ్ కమ్యూనిటీ, నవోదయ కాలనీ, షంషీగూడలో ఎన్నికల ప్రచారంలో జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయినా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పథకాలతో రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తపరుస్తున్నారని తెలిపారు. మహిళలకి అన్ని విధాల మేలు జరిగే విధంగా అమ్మ సోనియా గాంధీ రేవంత్ రెడ్డి పథకాలను నిర్ణయించడం జరిగింది అని అన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు, ఇల్లు లేని వారికి సొంత ఇంటి స్థలం ఇంటి నిర్మాణం కొరకు 5 లక్షల రూపాయలు సహాయం ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం కేటాయిస్తుందన్నారు .మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల 2500, 500 గ్యాస్ సిలిండర్, ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం అమలు చేస్తుందన్నారు.రైతు భరోసా ప్రతి ఏట రైతులకు , కౌల్ రైతులకు ఎకరానికి 15000 వ్యవసాయ కూలీలకు 12000 వరి పంటకు 500 బోనస్ అందిస్తుందన్నారు. గృాఎహజ్యోతి పథకం ప్రతి కుటుంబానికి ప్రతినెల 200 యూనిట్ ఉచిత కరెంటు ఇస్తుందన్నారు.యువ వికాసం పథకం విద్యార్థులకు 5 లక్షల విద్య భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తుందన్నారు.చేయూత సహాయం పథకం 4000 నెలవారి పింఛన్,10 లక్షలు రాజీవ్ ఆరోగ్య శ్రీ భీమా ఎవరు అనారోగ్యానికి గురి అయిన కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేసుకోవచ్చు అని తెలిపారు. ఈ 6 గ్యారంటీ పథకాలు ప్రతి ఒక్కరి కి అందుతాయని కాంగ్రెస్ పార్టీ అందరికీ న్యాయం చేసే పార్టీగా మీ అందరికీ తెలుసా అని కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. అవినీతి పాలనను తరమి కొట్టి ఇంటి పార్టీ కాంగ్రెస్ ను గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. నవంబర్ 30 హస్తం గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# మియాపూర్‌లో కార్పొరేటర్ ఉప్పలపాటి ఇంటింటి ప్రచారం



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని డైనామిక్ కాలనీ, అభయాంజనేయ కాలనీలలో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజ కవర్గ అభ్యర్థి ఆరెకపూడి గాంధీని గెలిపించాలని కోరుతూ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సోమవారం పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్త లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉప్పల పాటి శ్రీకాంత్ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీని ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు ఉప్పలపాటి శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు. గత తొమ్మిదిన్నరేళ్లుగా శేరిలింగ ంపల్లి నియోజకవర్గం ప్రజలకు నిత్యం అందుబా టులో ఉంటూ నిరంతరం సేవచేసిన నాయకుడు, మన కష్టసుఖాల్లో పాలుపంచుకుని అనునిత్యం మనకు అండగా నిలిచిన నేత గాంధీని మళ్లీ ఆశీర్వ దించాలని కార్పొరేటర్ శ్రీకాంత్ కోరారు. శేరిలిం గంపల్లి నియోజకవర్గంలో అరెకపూడి గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇద్దామన్నారుఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు ,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గులాబీ దండుగా కదిలిన హైదర్ నగర్ ప్రజానీకం

● అడుగు అడుగునా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ గాంధీ మీద తమ అభిమానాన్ని చూపిస్తూ సాగిన ప్రచారం
● ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళ హారతులతో ప్రభుత్వ విప్ గాంధీ కి అపూర్వ స్వాగతం పలికిన మహిళ సోదరీమణులు
● మంచి పనులెన్నో చేసాం. ఆశీర్వదించండి ● శేరిలింగంపల్లి లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తాం ● ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హైదర్ నగర్ లో శ్రీ దుర్గా మైసమ్మ దేవాలయం లో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల తో కలిసి ప్రత్యేక పూజలు చేసి, హైదర్ నగర్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, హైదర్ నగర్, రాం నరేష్ నగర్, నందమూరి నగర్, జయభారత్ నగర్,నిజాంపేట్ రోడ్డు , సెవెన్ హిల్స్ , అల్లపూర్ సొసైటీ కాలనీలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని తెలియచేసారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిది ఏండ్లలో చేసిన అభివృాఎద్ధి , సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు తెలిపారు. అత్యధిక భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయం అని, ఈ విజయం ను ముఖ్యమంత్రి కేసీఆర్కి కానుకగా ఇస్తామని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి తోడ్పడే విధంగా మ్యానిఫెస్టో ఉంది అని , సబ్బండ వర్గాల ప్రజలకు ఉపయోగంగా ఉంది అని, రాబోయే ఎన్నికల్లో విజయం తథ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, శ్రేయభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## బర్రెలక్క (శిరీష ) ప్రజా పార్టీ, సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ పూర్తి మద్దతు

### స్వతంత్ర అభ్యర్థి బర్రెలక్కకు బహుజనులంతా మద్దతు పలికి విజిల్ గుర్తుకు ఓటు వేయాలి

### ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ డా. దాసరి అజయ్ కుమార్ యాదవ్

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃకొల్లాపూర్ నియోజకవర్గం స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి బర్రెలక్క ( శిరీష ) కు ప్రజా పార్టీ, సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ పూర్తి మద్దతు ఉంటుందని ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ తెలిపారు. నిరుద్యోగుల సమస్యలపై పోరాటం చేస్తున్న కొల్లాపూర్ నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి బర్రెలక్కకు కొల్లాపూర్ నియోజకవర్గంలోని బహుజనులు, నిరుద్యోగులు, యువత, విద్యార్థులు, రైతులు పూర్తి మద్దతు తెలిపి విజిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. దశాబ్దాల కాలంగా కొల్లాపూర్ నియోజకవర్గాన్ని దొరలే పరిపాలిస్తున్నారన్నారు. బహుజన బిడ్డ, సమాజం పైన పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి విద్యావంతురాలైన బర్రెలక్కకు నియోజకవర్గంలోని బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ప్రజలందరూ అండగా నిలబడాలని ఆయన కోరారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజా పార్టీ కార్యకర్తలు, సామాజిక తెలంగాన పొలిటికల్ ఫ్రంట్ సభ్యులు అందరూ బర్కెలక్క గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తారని ఈ సందర్భంగా డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ తెలియజేశారు.



## ముద్దగౌని సతీష్కుమార్గౌడ్ ఆధ్వర్యంలో శివ పడి పూజ

### పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్రెడ్డి, బీఆర్ఎస్ ఇన్చార్జ్ ముద్దగౌని రామ్మోహన్గౌడ్

### శివ నామ స్మరణతో మార్మోగిన బిఎన్రెడ్డినగర్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃశ్రీ మల్లిఖార్జున భక్త సమాజం అధ్యక్షులు ముద్దగౌని సతీష్కుమార్గౌడ్ ఆధ్వర్యంలో బిఎన్రెడ్డినగర్ డివిజన్ వైదేహినగర్లో శివ పడి పూజా కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున సుమారు రెండు వేల ఐదు వందల మంది భక్తులు పాల్గొన్న ఈ పడి పూజా కార్యక్రమం సందర్భంగా బిఎన్రెడ్డినగర్ ప్రాంతం శివ నామ స్మరణతో మార్మోగింది. ఈ పడి పూజా కార్యక్రమానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్రెడ్డి, ఎల్బీనగర్ బీఆర్ఎస్ ఇన్చార్జ్ ముద్దగౌని రామ్మోహన్గౌడ్, బిఎన్రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న, జయచంద్రారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ కమలాసుధీర్రెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన ద్వారా శాంతి సమాజ స్థాపన జరుగుతుందన్నారు. శ్రీ మల్లిఖార్జున భక్త సమాజం అధ్యక్షులు ముద్దగౌని సతీష్కుమార్గౌడ్ ఇంత పెద్దన పడి పూజా కార్యక్రమం నిర్వహించడం, భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని పడి పూజా కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు.

## జర్నలిస్ట్ నర్సింగ్రావు మృతి పట్ల సంతాపం..బండారు దత్తాత్రేయ

ముషీరాబాద్.మేజర్ న్యూస్ : సీనియర్ పాత్రికేయులు శ్రీ ఎర్రం నరిశ్శంగ్ రావు మృాఎతి పట్ల హరియాణా గవర్నర్ శ్రీ బండారు దుఃశ్హాత్రేయ వారి కుటుంబ సభ్యులతో టెలిఫోన్ ద్వారా మాట్లాడి తీవ్ర సంతాపం తెలియజేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ : శ్రీ నర్సింగ్ రావు మరణ వార్త నాకు తీవ్ర భాధను కలిగించింది. ఒక బలహీన వర్గాల నుంచి వచ్చి స్వశక్తి తో ఎదిగి జర్నలిజం వృాఎత్తిని చేపట్టి నిస్వార్ధంగా, నిశ్శాజాయితితో అంకురిత దీక్షతో పశ్శనిజసారు. ప్రజాసమస్యలపట్ల ఒక మంచి అవగాహనా ఉన్నటువంటు జర్నలిస్టు శ్రీ నర్సింగ రావు గారు. నాకు అత్యంత ఆత్మీయుడు. మేము ఎప్పుడు కలిసిన అనేక విషయాలపై నాతో చర్చించేవారు. ఆయన జాతీయ భావాలు గల నాయకుడు. సమాజసేవకు అంకితమైనటువంటి వ్యక్తి. బలహీన వర్గాల వారి సమస్యలపట్ల పశ్శజఎమ్కరానికై కృాఎషిచేసేవారు. అలాంటి జర్నలిస్టును కోల్పోవడం చాల బాధాకరం. హైదరాబాద్ నగరం ఒక మంచి జర్నలిస్టుని కోల్పోయినట్టైంది. శ్రీ నర్సింగ్ రావు పశ్శృాఎతి పట్ల నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను. వారి ఆతఙ్మకు శాంతిని కలిగించాలని, ఈ కష్టకాలాన్ని తట్టుకునే శక్తిని ధైర్యాన్ని మీ కుటుంభం సభ్యులకు ప్రసాదించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు.

## టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై సీఈఓకు నాలుగు ఫిర్యాదులు

### సోమ భరత్, బీఆర్ఎస్ లీగల్ సెల్..



సోమాజిగూడా/మేజర్ న్యూస్: పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి హింసను ప్రేరేపించేలా మాట్లాడుతు కాంగ్రెస్ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తూ, చట్టాన్ని, ఈసీని బేఖాతరు చేస్తున్నారని బీఆర్ఎస్ లీగల్ సెల్ నాయకులు సోమా భారత్ , జక్కుల లక్ష్మణ్ లు ఆగ్రహం వ్యక్తంచేశారు. వారు సోమవారం ఎన్నికల కమిషన్ అధికారులకి పిర్యాదు చేసారు. అనంతరం వారు మాట్లాడుతూఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా దురదృాఎష్టవశాత్తు ఈసీ ఇప్పటికీ చర్యలు తీసుకోలేదని , అందుకే రేవంత్ ఇష్టారీతిన మాట్లాడుతూ రెచ్చిపోతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.కేసీఆర్ శిరచ్చేదం చేయాలని రేవంత్ పిచ్చిపిచ్చిగా మాట్లాడుతూ సమాజంలో శాంతి యుత వాతావరణం చెడగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.తెలంగాణ సంస్కృాఎతిని అవమానపరిచే భాష మాట్లాడుతు,ఎన్నికలంటే హింసను రెచ్చగొట్టడమేనా అన్నట్లుగా రేవంత్ వ్యవహరిస్తున్నారన్నారు.తొమ్మిదిన్నరేళ్లలో ఇలాంటి ఘటనలు ఎప్పుడైనా జరిగాయా?రేవంత్ మాటలకు కాంగ్రెస్ లో ఉన్నవాళ్లు హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారు.శాంతి భద్రతల పరిరక్షణపై ప్రత్యేకంగా దృాఎష్టి సారించాలని ఈసీని గతంలోనే కోరి ఈసీకి అనేక ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు.ఈసీ ఎలాంటి చర్యలు తీసుకోవడం చాలా బాధాకరం.రేవంత్ రెడ్డి ఏ ఉద్దేశంతో రాష్ట్రంలో హింసను ప్రోత్సహిస్తున్నారని ,బీఆర్ఎస్ హింసను ఎట్టి పరిస్థితుల్లో సహించదని వారు స్పష్టంచేశారు.సీఈఓకు అన్ని విషయాలు వివరంగా చెప్పామని,వెంటనే చర్యలు తీసుకోపోతే వ్యవస్థ అరాచక శక్తుల చేతుల్లోకి పోతుందని కూడా విన్నవించామన్నారు.నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటామని సీఈఓ హామీ ఇచ్చారని ,కాంగ్రెస్ చట్టాన్ని ఉల్లంఘించి అసత్యాలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేస్తూ,ఎలాంటి అనుమతులు లేకుండా సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారు.దొంగ ఛానళ్ల ముసుగులో దొంగ మనషులు బీఆర్ఎస్ పై దుష్ప్రచారం చేస్తున్నారని దీన్ని ఏ మాత్రం సహించేది లేదని వారు స్పష్టంచేశారు.

## బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకుందాం

### వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్రెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించుకోవాలని, తద్వారా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ను మరో సారి ముఖ్యమంత్రి చేయాల్సిన అవసరం ఉందని వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని మల్లిఖార్జుననగర్, ఇంజనీర్స్ కాలనీ, ఆర్టీసి కాలనీలలో జిట్టా రాజశేఖర్రెడ్డి, కుంట్లూర్ వెంకటేష్గౌడ్ ల ఆధ్వర్యంలో కో ఆర్డినేటర్ అనిల్, రవీందర్రెడ్డి, నవీద్, అజయ్ యాదవ్ లతో కలిసి బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా జిట్టా రాజశేఖర్రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిందన్నారు. అందులో భాగంగానే ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ల సహకారంతో వేల కోట్ల రూపాయల నిధులు వెచ్చించి ఎల్బీనగర్ను అన్ని విధాలుగా అభివృద్ధి చేశామన్నారు. ఎల్బీనగర్ సమగ్రాభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్రెడ్డిని గెలిపించాలని ఈ సందర్బంగా జిట్టా రాజశేఖర్రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జైపాల్రెడ్డి, సోషల్ మీడియా ఇన్చార్జ్ రవికుమార్, ముకుందరాజ్, నవీన్కుమార్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, బిజెపిలను నమ్మకండి

● కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ ● అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపాలి
● ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో బీజేపీ పార్టీ ఖాళీ ● బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పదేండ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి బుద్ధి చెప్పాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ అన్నారు. ఓల్డ్ బోయినపల్లి డివిజన్ బ్లాక్ ప్రెసిడెంట్ రాజేందర్ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా కోర్డినేటర్ గణేష్ గుప్తా, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు లీత షనే గుప్తా బిజెపికి రాజీనామా చేసి బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బండి రమేష్ వారికి కాంగ్రెస్ పార్టీ కన్వర్ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ బీజేపీ పార్టీ మేనిఫెస్టో నచ్చక ప్రజలకు ఉపయోగపడేలా లేవు అని, కాంగ్రెస్ పార్టీ అధినేత సోనీయగాంధీ పేద ప్రజలకు భవిష్యత్ తరహా లో ఉందని మేము కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నమన్నారు. ప్రజలకు నెలకు 2500/- రూపాయలు, ఆర్టీసీ బస్సు ప్రయాణం ఉచితం, 500/-రూపాయలలకే వంట గ్యాస్ సిలిండర్ పై అందిస్తుందన్నారు. చదువులు చదువు కోవడానికి 5 లక్షల రూపాయలు కార్డు , పేదింటి ఆడబిడ్డ పెళ్లికి లక్ష రూపాయలు తులం బంగారం ఇలా శాశ్వత హామీలు గా ఉన్నాయి అని అన్నారు. పక్క రాష్ట్రము కర్ణాటక లో ఎన్నికల్లో ఐదు గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందన్నారు. బీజేపీ పార్టీ కి రాజీనామా చేసి స్వచ్ఛందంగా ఎవరి బలవంతం లేకుండా స్థానిక కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నాం అని తెలిపారు. వెంటనే స్థానిక కాంగ్రెస్ పార్టీ బ్లాక్



ప్రెసిడెంట్ రాజేందర్ ఆధ్వర్యంలో 200 మంది మహిళా బీజేపి కార్యకర్తలకు స్థానిక కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ సమక్షంలో చేరమన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

**★బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ లో చేరిన ముస్లిం మైనార్టీ నాయకులు :** బోయినపల్లి డివిజన్ హస్మాత్ పేట్ లో అస్లాం, వాహిద్ ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదివారం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బండి రమేష్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలు చేరిన వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం మా ముస్లిం లకు ఎలాంటి పథకాలు ఇవ్వలేదు అని తెలిపారు. అదేవిధంగా ఎలాంటి గొడవలు జరిగిన మాపై కేసులు పెట్టి కోర్టు చుట్టూ తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ తల్లి సోనియాగాంధీ మాకు అండ , కాంగ్రెస్ పార్టీ బండి రమేష్ మాకు బలం అని తెలిపారు. 50 మంది మైనార్టీ సోదరులు టిఆర్ఎస్ అరాచకం పాలనా మాకు వద్దు అంటూ స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరాలి అనుకున్నమన్నారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ మీకు నేనున్న భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ గెలువు కోసం మీ అవసరం చాలా ఉన్నది పార్టీ కోసం పనిచేద్దాం తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకి మన ఋణం తీర్చుకుందామని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 1969 ఉద్యమకారుల మద్దతు




హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లు అయినప్పటికీ, తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ నిర్లక్ష్యం వహించారని తొలి దశ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఉద్యమకారుల సంఘం నాయకులు ఆరోపించారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ కాంగ్రెస్ పార్టీని నమ్ముతున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమకారుల మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఎల్బీనగర్ ప్రజలు నిఖార్సయిన ఉద్యమకారుడు మధుయాష్కి గౌడ్ ని గెలిపించాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షుడు చక్రహరి రామరాజు, సీనియర్ ఉపాధ్యక్షుడు వనం చంద్రమౌళి, మారం సంతోశ్ రెడ్డి, వెంకటయ్య, చంద్రారెడ్డి, భాస్కర శర్మ, బాలయ్య , గణేష్ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్‌లో పుస్తక ప్రదర్శన



హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ లో సోమవారం కళాశాల గ్రంథాలయం ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జోత్న్న ప్రభ ప్రారంభించారు. కళాశాల పుస్తకాలే కాకుండా ఇతర విలువైన గ్రంథాలు సైన్స్ అండ్ టెక్నాలజీ, చరిత్ర, ఆర్థిక, సామాజిక, భాషా సాహిత్యాలు, ఇతర అంశాలతో అనేక గ్రంథాలను విద్యార్థులు ఉపయోగించుకొని విజ్ఞానాన్ని పెంచుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. గ్రంథాలయ పాలకుడు అమరేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ సురేశ్, డాక్టర్ రవీందర్, నరేందర్ రెడ్డి, డాక్టర్ రాకేష్ భవాని, సత్యనారాయణ, డాక్టర్ కిరీటం, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మెహర్ రాజ్ కుమార్, గ్రంథపాల సహాయకుడు మురళీమోహన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాసేవే నా సంకల్పం

● ప్రజల కష్ట సుఖాలు తెలిసిన వాడిని ● మహిళల మంగళ సూత్రాలు తెంచిన సుధీర్‌రెడ్డికి ఓటుతోనే బుద్ధి చెప్పాలి
● నీతిమాలిన రాజకీయాలు కాదు..నిబద్ధత కలిగిన రాజకీయాలే నా లక్ష్యం ● సుధీర్‌రెడ్డిని వ్యతిరేకిస్తే రౌడీషీటర్లు, సమర్థిస్తే పునీతులా..? ● సుధీర్రెడ్డి మేక వన్నె పులి ● మధు యాస్కికి ఎల్బీనగర్ ఇన్ని రోజులు ఎందుకు గుర్తుకు రాలేదు? ● అమ్ముడుపోయే గుణం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉంది ● ఎల్బీనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి

హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రజాసేవే నా సంకల్పమని, వారి కష్టసుఖాలు తెలిసిన వాడినని బీజేపీ ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి అన్నారు. సోమవారం ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డితో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన పార్టీ అభ్యర్థినైన తనను గెలిపించి, మహిళల మంగళ సూత్రాలు తెంచిన సుధీర్రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని ఎల్బీనగర్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవ చేయాలనే దృఢ సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చిన తాను 16 ఏండ్లుగా నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకున్నానన్నారు. సుధీర్రెడ్డి మాదిరిగా తాను నీతిమాలిన రాజకీయాలు చేయనని, నిబద్ధత కలిగిన రాజకీయాలు చేస్తానన్నారు. తనను విభేధించినవుడు రౌడీషీటర్ అయిన వ్యక్తులు తనను సమర్థిస్తే పునీతులుగా మారతారా అని సామ రంగారెడ్డి ప్రశ్నించారు. సుధీర్రెడ్డి తీరును చూస్తే ఊసరవెల్లి సైతం సిగ్గు పడుతుందన్నారు. ఇతరులపై తప్పుడు ప్రచారం చేసే సుధీర్రెడ్డి, తన నిజ స్వరూపం గురించి మాట్లాడేతే మాత్రం సహించలేడన్నారు. వరలక్ష్మి వ్రతం రోజు మహిళల పుస్తెల తాళ్లు తెంపించిన దుర్మార్గుడు సుధీర్రెడ్డి అన్నారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించిన బీజేపీ కావాలో, మహిళల మంగళ సూత్రాలు తెంచిన సుధీర్రెడ్డి కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. తన అవినీతి, అక్రమాలపై మాట్లాడే వారిపై దాడులు చేయించడం, వారిని భయభ్రాంతులకు గురి చేయడం సుధీర్రెడ్డి నైజమన్నారు. ఇతర పార్టీల వారిపైనే కాకుండా తన సొంత పార్టీ నాయకులపై కూడా దాడులు చేయించిన ఘనత సుధీర్రెడ్డిదన్నారు. ఎల్బీనగర్లో ఇక సుధీర్రెడ్డి రౌడీ పాలనకు చరమగీతం పాడి, సుపరిపాలన కొరకు బీజేపీకి ఓటు వేసి గెలిపించడానికి నియోజకవర్గ ప్రజలు సంసిద్ధులై ఉన్నారన్నారు. సుధీర్రెడ్డి మేక వన్నె పులి చర్యలను ఎల్బీనగర్ ప్రజలు గమనించారని, ఈ ఎన్నికల్లో అతనికి ఓటుతోనే తగిన బుద్ధి చెబుతారన్నారు. 2018లో సుధీర్రెడ్డిని గెలిపించి ఓడిపోయిన ఎల్బీనగర్ ప్రజలు, ఇప్పుడు అతడిని



ఓడిరచి తాము గెలవాలనే కసితో ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలను ప్రజలు నమ్మట్లేదన్నారు. కాంగ్రెస్ను గెలిపిస్తే పార్టీ మారకుండా ఉంటారనే గ్యారంటీ లేదన్నారు. ఇక్కడే పుట్టానని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఇన్ని రోజులు ఎల్బీనగర్ ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. 2018లో కాంగ్రెస్ నుంచి గెలిచిన సుధీర్రెడ్డి అధికార పార్టీకి అమ్ముడుపోయాడన్నారు. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్కు ఓటు వేస్తే అమ్ముడుపోరనే నమ్మకం లేదన్నారు. సుధీర్రెడ్డి, మధు యాస్కిలు దొందు దొందే అని ఎద్దేవా చేశారు.ఒకవేళ మధు యాస్కి గెలిపిస్తే 2018లో సుధీర్రెడ్డి అమ్ముడు పోయిన రేటు కంటే ఎక్కువ రేటుకు అమ్ముడుపోతాడు తప్ప ప్రజల పక్షాన నిలవడన్నారు. అమ్ముడుపోవడమనేది గుణం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మ్యానిఫెస్టోల కంటే బీజేపీ మ్యానిఫెస్టోనే బాగుందనే అభిప్రాయం ప్రజల్లో ఉందన్నారు. బీజేపీ మ్యానిఫెస్టోలో జీహెచ్ఎంసీ పరిధిలో వరదనీరు, డ్రైనేజి వ్యవస్థ ప్రక్షాళనకు ప్రాధాన్యతను ఇచ్చిన విషయాన్ని ఎల్బీనగర్ ప్రజలు గుర్తించాలన్నారు. వరదల వల్ల ఎక్కువ నష్టపోయేది, ఎక్కువ ఇబ్బందులు పడేది ఎల్బీనగర్ ప్రజలేనన్నారు. బీజేపీని గెలిపిస్తే వరదనీరు, డ్రైనేజి సమస్య శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు.

## క్రికెట్ బెట్టింగ్‌ను ఆడుతున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన సౌత్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు....




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వరల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్‌ను పురస్కరించుకుని ఇంట్లో రహస్యంగా క్రికెట్ బెట్టింగ్ ఆడుతుండగా,కమీషనర్ ఆఫ్ టాస్క్‌ఫోర్స్,నార్త్ జోన్ టీమ్ పోలీసులు బలగాలను రంగంలోకి దిగి వారిని అరెస్టుచేసి వారివద్దనుంచి 40వేల నగదు,బ్యాంక్ బ్యాలెన్స్‌కల్పి మొత్తం రూ.10.71లక్షలమేరకు స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. నితిక పంత్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. ...బోయిన్‌పల్లికి చెందిన మహేష్ రమేష్ మానియల్ (53),బోయిన్‌పల్లిలోని సిఖ్‌విలేజ్‌కు చెందిన తేజాష్ థక్కర్ (45)లుకల్సి వరల్డ్ కప్ ఫైనల్ క్రికెట్ మ్యాచ్‌మీద ఆన్‌లైన్ బెట్టింగ్‌ను నిర్వహిస్తున్నట్లు తమ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం లభించడంతో, తమ పోలీసులు రంగంలోకిదిగి ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి, వారివద్దనుంచి రూ.40వేల నగదుతోపాటు బ్యాంక్ బ్యాలెన్స్‌కింద మొత్తం రూ.10.71 లక్షలమేరకు స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. నితికా పంత్ తెలిపారు. అదుపులోకి తీసుకున్న వీరిద్దరిని విచారణ నిమిత్తం కార్ఖానా పోలీసులకు అప్పగించడం జరిగిందన్నారు. ఈ దాడి కేసులో నార్త్ జోన్ ఇన్‌స్పెక్టర్ ఎల్. భాస్కర్‌రెడ్డి,ఎస్.ఐ.లు బి. ఆశోక్‌రెడ్డి, పి. జ్ఞానాదీప్,జి. నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావును గెలిపించండి

## కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు గెలుపే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ గురువారం యూసుఫ్‌గనర్, కెసిఆర్ నగర్‌లో ముమ్మర ప్రచారం నిర్వహించడం జరిగింది. నిరంతరం ప్రజతో మమేకమవుతూ కోట్ల రూపాయల నిధులతో కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్ కరపత్రాలను పంచుతూ ఇంటింటి ప్రచారం చేసారు. పేదలకు ఉపకరించే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు బంధు, దళిత బంధు, బీసీ బంధు, ఆసరా పించన్లతో పాటు వివిధ సంక్షేమ పథకాలను అమలు



జరగాలంటే మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వం రావాలని ఆమె అన్నారు. సాయంత్రం మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు అల్లాపూర్ డివిజన్ నుండి బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని మంత్రి రోడ్ షోను విజయవంతం చేసారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రోడ్‌ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా వృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకలు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం : రాజీవ్‌గాంధీనగర్ ఎ బ్లాక్‌లో మేడ్చల్‌జిల్లా మైనారిటీ అధ్యక్షుడు గౌసుద్దీన్ చేతులమీదుగా బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# యూసుఫ్ గూడాలో బీజేపీ ప్రచారంకి స్పందన



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: బీజేపీ ని గెలిపిస్తే జూబ్లీహిల్స్ లో అభివృాఎద్ధి జరుగుతుందని బిజేపీ జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి పేర్కొన్నారు. యూసఫ్ గూడ, ఎల్ ఎన్ నగర్ బస్తీ లో బిజేపీ జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి డోర్ టూ డోర్ క్యాంపెయిన్ లో. ప్రజల వద్ద వెళ్లి బిజేపి కి సపోర్ట్ చేయమని కోరడం జరిగింది. బీజేపీ కి వస్తున్న ఆదరణ అభినందనీయమన్నారు. కార్యక్రమం లో కుంభాల గంగరాజు, బంగారు ప్రశాంత్ , ప్రేమ్, కొండపల్లి చంద్ర మోహన్, కృాఎష్ణా మూర్తి, జ్ఞానేశ్వర్ ,వులి రామ్,సతీష్, ప్రశాంత్,స్వామి,రమణ,పల్లె బాల రాజు,హరీష్,డి సాయి, కాట్ రాజ్, బి శేఖర్, డి శేఖర్,పవన్, సాయి ,నాగార్జున కాగిత, మహిళ నాయకులు నాగమణి,స్వప్న,కృాఎష్ణ వేణి,హరిణి,లక్ష్మి క్రాంతి, కవిత,కుమారి,దుర్గా,భవాని తది తరులు పాల్గొన్నారు.

# కూన శ్రీశైలం గౌడ్‌కు అండగా నిలవండి : మురళీధర్ రావు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ కు ప్రజలు అండగా నిలవాలని బిజెపి సీనియర్ నేత మురళీధర్ రావు పేర్కొన్నారు. బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ కు మద్దతుగా బిజెపి సీనియర్ నేత మురళీధర్ రావు, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, బిజెపి నేత చికోటి ప్రవీణ్ లు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. బజెపి ఆధ్వర్యంలో బాచుపల్లి, నందనవనం కాలనీలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశానికి పెద్ద ఎత్తున ప్రజలు, బీజేపీ, జనసేన శ్రేణులు హాజరై, కూన శ్రీశైలం గౌడ్ కి మద్దతుగా నిలిచారు. బాచుపల్లి నుండి నందనవనం కాలనీ వరకు ప్రచార రథంపై నుండి కూన శ్రీశైలం గౌడ్, మురళీధర్ రావ్ తదితర నాయకులు ప్రజలకు అభివాదం చేస్తూ, సమావేశానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు బీజేపీ మద్దతు ను తెలియజేస్తూ బీజేపీ అభ్యర్థిపై పూలవర్షం కురిపించారు. అనంతరం బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తాను గెలిస్తే నిజాంపేట్ కార్పొరేషన్ లో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరించడంతోపాటు, నిజాంపేట్ ని మోడల్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే బీఆర్‌ఎస్ కు వేసినట్టేనని, కాంగ్రెస్ పార్టీలో గెలిచిన వాళ్ళు బీఆర్‌ఎస్ లో చేరుతారని అన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి ఓడిపోతే విదేశాలకు వెళ్తాడని, కాంగ్రెస్ అభ్యర్థి ఫార్మ్ హౌస్ లకు పరిమితమవుతాడని అన్నారు.

నిజాంపేట్ కార్పొరేషన్ లో ఫ్లైఓవర్లు నిర్మాణంతో పాటు, ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తామని, అంబిర్ చెరువు సుందరీకరణతో పాటు మౌలిక వసతులు కల్పనకు కృాఎషి చేస్తానన్నారు. ఈనెల 30వ తారీఖున జరిగే ఎన్నికల్లో కమలం వువ్వు గుర్తు పైన ఓటు వేసి కూన శ్రీశైలం గౌడ్ భారీ మెజారిటీతో గెలిపించాలని బిజెపి నేత మురళీధర్ రావు ఓటర్లను కోరారు.

# గోషామహల్‌లో ఏన్నికల ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. సునీతారావు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోషామహల్ కాంగ్రెస్ పార్టీ ఏమ్మెల్యే అభ్యర్థి ఎం. సునీతారావు పలువురు మహిళా కాంగ్రెస్ నాయకులతోకల్సి సోమవారం గోషామహల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పాదయాత్రచేసి, ఇంటింటికివెళ్ళి హస్తం గుర్తుకే ఓటువేసి తనను గెలిపిస్తే, నియోజకవర్గం ప్రజలకు నిరంతరం అండగా ఉండి,ప్రజా సేవ చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఏమ్మెల్యే అభ్యర్థి ఎం. సునీతారావు ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలుచేసి, కచ్చితంగా అమలుచేసి,ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకుంటుందన్నారు.

# పధాని హామీపై విశ్వాసం ఉంది : మందకృష్ణ మాదిగ

**- మాదిగలంతా బీజేపీ గెలుపుకోసం కృషి చేయాలి - బీసీ ముఖ్యమంత్రి హామీ అమలు కోసం బీసీలు బీజేపీని గెలిపించుకోవడం చారిత్రక అంశం. - కాంగ్రెస్, బి.ఆర్.ఎస్ పార్టీలు మాదిగలకు అన్యాయం చేశాయి**

సోమాజిగూడా/మేజర్ న్యూస్: ఎస్సి వర్గీకరణ అంశం పై ప్రధాని మోదీ ఇచ్చిన హామీ పై తమకు పూర్తి నమ్మకం ఉందని , అంతేకాకుండా తెలంగాణ మాదిగ సామాజిక వర్గానికి ఒక బీసీని ముఖ్యమంత్రిగా చూడాలనేది బీసీలు అందరితోపాటు దశాబ్దల కాలం గా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఒక కులానికి నాయకత్వం వహిస్తున్న తన చిరకాల స్వప్నం అని వ్యాఖ్యానించారు మందకృాఎష్ణ మాదిగ. బి.ఆర్.ఎస్ ,కాంగ్రెస్ పార్టీలు వర్గీకరణ విషయంలో తమను మోసం చేశాయని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక దేశ ప్రధాని స్థాయిలో ఉన్న మోదీ స్వయంగా బహిరంగ సభ లో వర్గీకరణ ముఖ్యంశముగా పోరాటం చేస్తున్న మాదిగ కులానికి హామీ ఇవ్వడం చరిత్రాత్మక అంశమని మంద కృాఎష్ణ అన్నారు .సోమాజిగూడా ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్గీకరణ ఆంశం పై తక్షణమే ఫలితం రాకున్నా , 30 వ తేదీ న జరగబోయే ఎన్నికల్లో బీసీ లుతమ ఓటు హక్కును వినియోగించుకుంటే మాత్రం ప్రదాని మోడీ హామీ మేరకు బిసి అభ్యర్థి తప్పకుండా ముఖ్యమంత్రి అయ్యే అవకాశం 100శాతం ఉందన్నారు. తెలంగాణ బీసీ బిడ్డలంతా ఈ విషయం గమనించి తమకు రాజ్యాధికారం కావాలో లేక దొరల పాలన కావాలో తేల్చుకొని 30వ తారీకున తమ ఓటును వినియోగించు కోవాలని కోరారు.నిన్నటి వరకు బీసీలకు రాజ్యాధికారం అంటూ రోడ్ల మీదకి వచ్చిన బీసీ లందరూ తమకు రాజ్యాధికారం కావాలి అనుకుంటే బిజెపికి ఓటు వేసి బీసీని ముఖ్యమంత్రిగా తెచ్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది అని తెలిపారు. లేకపోతే చరిత్ర బీసీలను క్షమించదు అని బీసీలు తమకు తామే అన్యాయం చేసుకున్న వారు అవుతారని , మోసం చేసే వారిని కాదు మాట నిలబెట్టుకునే ప్రభుత్వాన్ని తెలంగాణలో తెచ్చుకోవాల్సిన అవసరం ఎంతైనా



ఉంది అని తెలిపారు.రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఇప్పటివరకు మాదిగలు చేసిన ప్రతి పోరాటంలో అత్యంత నమ్మకంగా మాదిగల వైపు నిలబడ్డారని , ఇప్పుడు మోడీ కూడా స్పష్టమైన హామీ ఇచ్చారని అందుకే వర్గీకరణ అంశంపై న్యాయం చేసేందుకు కమలం గుర్తుకు ఓటు వేసి బీజేపీ ని గెలిపించుకోవాలని ఆయాన మాదిగ సమాజానికి చెందిన ఉప కులాల వ్యక్తులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు మాదిగ, ఎమ్మెస్ పి రాష్ట్ర అధ్యక్షులు తీగల ప్రదీప్ గౌడ్ , ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ, సీనియర్ నాయకులు సొట్ట నరేంద్ర బాబు మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రాయణ్‌గుట్ట-నల్లకుంట-లంగర్‌హౌజ్-బేగంపేట్-ఫిల్మ్‌నగర్ పి.ఎస్. పరిధిలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః
అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సమస్యాత్మకమైన నగరంలోని చాంద్రాయణ్‌గుట్ట,నల్లకుంట,లంగర్‌హౌజ్,బేగంపేట్,ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసు అదనపు బలగాలు సోమవారం ప్రత్యేకంగా బస్తీల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో ఇన్‌స్పెక్టర్లు,ఎస్.ఐ.లు,పోలీసులు,అదనపు పోలీసు బలగాలు పాల్గొన్నారు.



# బిజెపి మేనిఫెస్టోను చూసి బిజెపికి ఓటువేసి నన్ను గెలిపించాలి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బి.జె.పి.పార్టీ విడుదల చేసిన ఏన్నికల మేనిఫెస్టోను చూసి స్థానిక ప్రజలు బి.జె.పి. పార్టీ గుర్తు అయిన కమలం పువ్వుకు ఓటువేసి

### -బి.జె.పి. ఎమ్మెల్యే అభ్యర్థి టి. అమర్‌సింగ్

తనను గెలిపించాలని ,తన విజయం రాష్ట్రాభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని ,కార్వాన్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధికి నోచుకోవాలంటే బి.జె.పి. పార్టీకే ఓటు వేయాలని కార్వాన్ బి.జె.పి. అభ్యర్థి టి. అమర్‌సింగ్ కోరారు. సోమవారం ఆయన గుడిమల్కాపూర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ఆయన పాదయాత్రచేసి,స్థానికులనుకల్సి పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అమర్‌సింగ్ మాట్లాడుతూ దేశాభివృద్ధికి భారత ప్రధాని నరేంద్ర మోడి అహర్నిశలు పాటుపడుతున్నారని,ఆయన హాయంలోనే దేశం ఎంతో ప్రగతిపథంలోకి పయనిస్తుందని, నరేంద్ర మోడి పాలననుచూసి,ఓటర్లు బి.జె.పి. పార్టీకి ఓటువేసి తనను గెలిపించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఏన్నికల్లో బి.జె.పి. పార్టీకి ఓటువేసి గెలిపిస్తే, బి.సి.కులానికి చెందిన వ్యక్తికే రాష్ట్ర ముఖ్యమంత్రిగా నియమిస్తుందని పార్టీ అధిష్టానం బాహాటంగా ప్రకటన చేసిందని,ఆ దమ్ము ఇతర పార్టీలల్లో లేదని ఆయన చెప్పారు.

# కార్మికుల సంక్షేమమే నా లక్ష్యం : కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : కార్మికుల సంక్షేమమే నా లక్ష్యమని, వారి సంక్షేమం కొరకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేస్తానని కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. సోమవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట్ లో బీజేపీ సీనియర్ నాయకుడు మురళీధర్ రావ్ తో కలిసి బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం మల్లంపేటలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి శ్రీశైలం గౌడ్, మురళీధర్ రావు నివాళులు అర్పించి, మల్లంపేటలో జరిగిన స్ట్రీట్ కార్నర్ సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. మల్లంపేట్ లో బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ కి మద్దతుగా పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. తదనంతరం మురళీధర్ రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులంతా జేబుదొంగలతో పోల్చారు. మాయల పకీరు ప్రాణం చిలుక చేతిలో ఉన్నట్లు, కేసిఆర్ ప్రాణం ఎం.ఐ.ఎం చేతిలో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే బిఆర్ఎస్, ఎంఐఎం లకు వేసినట్టేనని, బిజెపి అధికారంలోకి రాగానే మత రిజర్వేషన్లను ఎత్తివేస్తామని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎంలు కుటుంబ పార్టీలను బిజెపి ఒక్కటే భారతీయుల పార్టీ అని అన్నారు. బిజెపి అధికారంలోకి రాగానే బీసీనీ ముఖ్యమంత్రి చేస్తామని, ఎస్సీ వర్గీకరణతో పాటు, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని అన్నారు. కుత్బుల్లాపూర్ బిజెపి అభ్యర్థి శ్రీశైలం గౌడ్ ని భారీ మెజారిటీతో గెలిపించి, బీఆర్ఎస్ రౌడీ ఎమ్మెల్యేకు బుద్ధి చెప్పాలని అన్నారు. కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ ఒకటే అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటుందని,



కార్మికులు ఎక్కువగా ఉండే ఈ ప్రాంతంలో వారి సంక్షేమం కొరకు ప్రత్యేక కార్మిక బోర్డును ఏర్పాటు చేస్తామని అన్నారు. కుత్బుల్లాపూర్ కు మెట్రోను విస్తరణ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి, తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విగ్నేశ్వర్, మల్లంపేట బిజెపి నేతలు శ్రీనివాస్ గౌడ్, అతిష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## గోషామహల్ నియోజకవర్గంలో బి.ఆర్.ఎస్. పార్టీని గెలిపిస్తే అన్ని సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయి- నందకిశోర్ వ్యాస్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃగోషామహల్ నియోజకవర్గంలో బి.ఆర్.ఎస్. పార్టీని గెలిపిస్తే, సమస్యలులేని నియోజకవర్గంగా,ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దే బాధ్యత తనదేనని,అందుకు స్వయంగా రాష్ట్ర మంత్రి కె.టి.ఆర్. సైతం గోషామహల్ నియోజకవర్గంను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని వాగ్దానం చేసినందుకు,త్వరలో జరిగే అసెంబ్లీ ఏన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి తనను భారీర మెజారిటీతో గెలిపించాలని బి.ఆర్.ఎస్. ఏమ్మెల్యే అభ్యర్థి నందకిశోర్ వ్యాస్ స్థానిక ప్రజలను అభ్యర్థించారు. సోమవారం ఆయన నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి, స్థానిక ఓటర్లను కల్సి కారు గుర్తుకు ఓటువేస్తే నియోజకవర్గం ఎంతో అభివృద్ధిపథంలోకి తీసుకురావడానికి వీలుకలుగుతుందన్నారు. బి.జె.పి. పార్టీకి రెండు సార్లు అవకాశం ఇచ్చారు,ఒకసారి తనకు ఒక అవకాశం కల్పిస్తే, నియోజకవర్గంను ఏవిధంగా తీర్చిదిద్దుతానో,మీరే చూడవచ్చని ఆయన చెప్పారు.

# కాంగ్రెస్ పార్టీకె మాలల మద్దతు... ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ చెన్నయ్య.

సోమాజిగూడా/మేజర్ న్యూస్: దళితుల సాధికారత కోసం అభివృఎద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతో చేసిందని , నవంబర్ 30న జరగనున్న ఎన్నికల్లో మాలల సంపూర్ణ మద్దతు పూర్తిగా కాంగ్రెస్ పార్టీకే ఉంటుందని మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెన్నయ్య తెలిపారు. సోమాజిగూడ ప్రెస్క్లబ్లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వర్కింగ్ చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు, బత్తుల రాంపప్రాద్, మన్నే శ్రీధర్లతోటి కలిసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దళితుల అభివృఎద్ధి కోసం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కి చట్టబద్ధత కల్పించి నిధులను సక్రమంగా ఉపయోగించిందని అలాంటి కాంగ్రెస్ పార్టీకి తమ మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు . అంతేకాకుండా అధికారంలో ఉన్నప్పుడు ఆహార భద్రత చట్టం, పనికి హామీ పథకం, ఆరోగ్యశ్రీ , సమాచార హక్కు చట్టం వంటి అనేక సంక్షేమ పనులతో సమాజాభివృఎద్ధి కోసం కృఎషి చేసిందని ,అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కూడా కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమైందని అందుకే తాము కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలువుతున్నామని అన్నారు . టిఆర్ఎస్ పార్టీ దళితులను పూర్తిగా వంచిందని దళిత ముఖ్యమంత్రి తో పాటు మూడెకరాల హామీ వంటి అనేక హామీలను తుంగలో తొక్కిందని, బిజెపి వర్గీకరణ పేరుతో దళితులకు అన్యాయం చేయాలని చూస్తుందని ఇది ఏమాత్రం మంచిది కాదని అన్నారు. సమావేశంలో గోకుల కళ్యాణ్, శివ,అంజలి,మన్నె రంగ ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



గాంధీనగర్ డివిజన్ శబరిమతి నగర్‌లో ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి ఎన్నికల ప్రచారం చేసారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.

ముషీరాబాద్ సమగ్ర అభివృద్ధికి బీఆర్ఎస్ కే ఓటువేయాలని ముఠాగోపాల్ ప్రజలను కోరారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే గాంధీని మరోసారి ఆశీర్వదించాలి : మాజీ కార్పొరేటర్ సాయిబాబా



కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే అరెకపూడి గాంధీని భారీ మెజార్టీతో గెలిపించాలని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా సోమవారం సోఫా కాలనీ, గోపన్ పల్లి తాండలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృఎద్ధికి సమాన ప్రాధాన్యత కల్పిస్తున్నదని కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నిరంతరం సేవచేసిన నాయకుడు, మన కష్టసుఖాల్లో పాలుపంచుకుని అనునిత్యం మనకు అండగా నిలిచిన నేత గాంధీని మళ్లీ ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ సభ్యులు, బూత్ ఇంచార్జ్ లు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు, పార్టీ శ్రేణులు,గ్రామస్తులు శ్రేయభిలాషులు పాల్గొన్నారు.

# తనయుని కోసం తండ్రి ప్రచారం

- శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్
- కుమారుడు బిజెపి అభ్యర్థి రవికుమార్ యాదవ్ గెలుపు కోసం భారీ ర్యాలీ
- పాల్గొన్న బిజెపి నేతలు సురభి రవీందర్ రావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, చెన్నమనేని స్రవంతి



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: తనని గెలువు కోసం వయసును సైతం లెక్కచేయక ఎన్నికల ప్రచారంలో ముమ్మరంగా పాల్గొంటున్నారు. వయసు మీద పడిన తండ్రి శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే ఏం బిక్షపతి యాదవ్ తన కుమారుడు శేరిలింగంపల్లి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. కుమారుడి గెలువును కాంక్షిస్తూ సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ ఆల్విన్ కాలనీ వివేకానంద నగర్, కూకట్ పల్లి డివిజన్ ల మీదుగా కొనసాగింది. భారీ ద్విచక్ర వాహనాల ర్యాలీ ముందుకు సాగగా ఓపెన్ టాప్ జీవుపై బిజెపి అభ్యర్థి ఎం రవి కుమార్ యాదవ్, బిజెపి నాయకులు సురభి రవీందర్ రావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, మేడ్చల్ అర్బన్ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి లు నిలబడి ప్రజలకు అభివాదం తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికార భారత రాష్ట్ర సమితి నాయకుల అవినీతి శృఎతి మించిందన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తేనే తెలంగాణ ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అభివృఎద్ధి కోసం ఎన్నో కోట్ల రూపాయల నిధులు ఇస్తే ఆ నిధులను దారి మళ్లించి అవినీతికి పాల్పడుతున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో శేరిలింగంపల్లి నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎం రవి కుమార్ యాదవ్ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## మల్లేపల్లి డివిజన్‌లో బి.ఆర్.ఎస్. అభ్యర్థి ఆనంద్‌కుమార్‌గౌడ్‌కు బ్రహ్మరథం పట్టిన స్థానికులు



సిటీ బ్యూరో,వేంజర న్యూస్ః నాంపల్లి నియోజకవర్గం బి.ఆర్.ఎస్. పార్టీ ఏమ్మెల్యే అభ్యర్థి సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్ సోమవారం మల్లేపల్లి డివిజన్‌లోని కట్ట మైసమ్మ, జాకీర్ హుస్సేన్ కమ్యూనిటీహాల్, ఆగాపురా, బోయిగూడ కమాన్,బాగ్ పరిధి ప్రాంతాల్లో పాదయాత్రగా పార్టీ సీనియర్ నేతలతోకల్సి ఇంటింటికివెళ్ళి ఓటర్లనుకల్సి కారు గుర్తుకే ఓటువేసి తనను గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. సి.ఎం.కె.సి.ఆర్. ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను,పార్టీ ఏన్నికల మేనిఫెస్టోనుచూసి తనకే ఓటువేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోల్కొండ డివిజన్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃకార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ సోమవారం గోల్కొండ డివిజన్‌లోని ఫతే దర్వాజా,బడా బజార్,ఛోటా బజార్,ఈ.ఎస్.ఐ. హాస్పిటల్,సాథ్ గల్లీ,నూర్ మెడికల్, వార్డు ఆఫీస్,బాలాహిస్సార్ లైన్,జామా మజీద్ లేన్ ప్రాంతాల్లో పార్టీ కార్పొరేటర్లు,పార్టీ నేతలతోకల్సి ఏన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌసర్‌మోహియుద్దీన్ దళిత నాయకులతోకల్సి డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. దళితులకు పెద్దపీఠం వేసిన ఘనత మజ్లీస్ పార్టీదేనని ఆయన గుర్తు చేశారు. దళితులుసైతం మజ్లీస్ పార్టీవైపు మొగ్గుచూపుతున్నారని,వచ్చే ఏన్నికల్లో దళితులు పతంగు గుర్తుకు ఓటువేసి,తనను మూడోసారికూడ భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.

# ఎల్బీనగర్ బిఎల్‌ఎఫ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటింటికి ప్రచారం

**-కత్తెర గుర్తుకు ఓటు వేయండి -ప్రజాసేవ చేసే అవకాశం కల్పించండి -ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిఆర్ఎస్- బిజెపి -కాంగ్రెస్ పార్టీలకు స్వస్తి పలకాలి -రాయబండి పాండురంగా చారి**



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్: బిఎల్‌ఎఫ్ బలపరిచిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి వర్కర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగాచారి ఎన్నికల ప్రచారంలో భాగంగాఎల్బీనగర్ నియోజకవర్గం లో డి వి యం కాలేజీ నుండి ప్రారంభమై సిరీస్ లైన్, పోస్ట్ ఆఫీస్ లైన్,ఆర్టీసీ కాలనీ, మజీద్ లైన్,చంద్రపురి కాలనీ,సెంట్రల్ బ్యాంక్ కాలనీ, తదితర బస్తీల్లో ఇంటింటి ప్రచారం కొనసాగించారు. ఈ ప్రచార భాగంలో కుల సంఘాల నాయకులు, సామాజికవేత్తలు, మేధావులు, వృా ఎత్తిదారులు, విశ్వకర్మ సంఘ నాయకులు,రజక వృాఎత్తిదారులు నాయకులు, నాయి బ్రాహ్మణ నాయకులు, ఎంబి సి నాయకులు, ఎస్సీ ఎస్టీ నాయకులు, మరియు సబ్బండ వర్గాల నాయకులను కలిసి కత్తెర గుర్తుకు ఓటెయ్యండి పాండురంగ చారిని గెలిపించండి అనే నినాదంతో ముందుకు వెళ్ళడం జరిగింది.

ముఖ్యంగా సోమవారం విశ్వకర్మ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ రామాచారి లు శాలువలతో సత్కరించి,ఓటు మనదే, సీటు మనదే తప్పకుండా గెలుస్తావని ధైర్యం ఇచ్చారు. విశ్వకర్మ ప్లైవుడ్ హార్డ్వేర్ షాప్ యజమానులు కాసోజు బ్రహ్మచారి అండ్ బ్రదర్స్ , శ్రీలక్ష్మి డెవలపర్స్ యజమాని గుండోజు బ్రహ్మచారి ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ లీడర్ భూపాల్ రెడ్డి, సంధ్యా క్లినిక్ డాక్టర్ అశోక్ గారు, ఎల్బీనగర్ డివిజన్ విశ్వకర్మ సంఘ అధ్యక్షులు పడకండి వెంకటాచారి , కాసోజుజనార్ధన చారి తదితరులను కలసి పార్టీకి మద్దతు తెలుపి పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొప్పు యాదయ్య,మోత్కూర్ మల్లాచారి, కరీంనగర్ నుండి సంఘనాయకులు నాంపల్లి శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు రామాచారి,శోభ రాణి,మట్టోజుస్వామి,ఎస్వి రాములు,జ్యోతి,భీమమ్మ,అయోధ్య,తదితరులు పాల్గొన్నారు.

# మార్పు కోసం కాంగ్రెస్‌కు ఓటు వేయండి

**- హస్తం పార్టీతోనే ఎల్బీనగర్ అభివృద్ధి సాధ్యం - ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్**

హయత్ నగర్, మేజర్ న్యూస్: కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో రాబంధులు రాజ్యమేలుతున్నాయని, ప్రగతి పట్టాలు తప్పిందని కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ విమర్శించారు. సోమవారం రాత్ర నాగోల్ డివిజన్ పరిధిలోని జైపురి కాలనీలో కాంగ్రెస్ పార్టీ, వామ పక్ష పార్టీలు కలిసి కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ మాట్లాడుతూ మార్పు కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎల్బీనగర్ అభివృాఎద్ధి హస్తం పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. అందుకోసం మీ అమూల్యమైన ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి సాయినగర్ వాసుల మద్దతు



హయత్ నగర్, మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సోమవారం ఎల్.బి.నగర్ బీఆర్ ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నాగోల్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ గుడిసెల వాసులు మద్దతు తెలిపారు. ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కాలనీలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీవాసులు సుధీర్ రెడ్డికి బ్రహ్మారథం పట్టారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపించుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు పరిష్కారం చేశామని తెలిపారు. ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని, వాటిని దశలవారీగా పరిష్కారం చేస్తామన్నారు. మరింత అభివృాఎద్ధి కావాలంటే వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ అభివృాఎద్ధికి మీ యొక్క సహాయ, సహకారాలు అందించాలని కోరారు.

# మధు యాష్కీని గెలిపించాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్: భారత కమ్యూనిస్ట్ పార్టీ బలపర్చిన ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ ను గెలిపించాలని సి.పి.ఐ.రాష్ట్రాఎ కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి ఓటర్లను కోరారు. సోమవారం ప్రచారంలో భాగంగా హయత్ నగర్ బస్ డిపో లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఆర్టీసీ సంస్థను, విలువైన ఆస్తులను కాపాడుకోవడం మన బాధ్యత అని, సంబండ వర్గాలు తెలంగాణ ఉద్యమంలో పాల్గొని 1300 వందల పైచిలుకు ఆత్మబలిదానాల తో తెలంగాణ రాష్ట్రం వస్తే కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడ్డారని ధ్వజమెత్తారు. డబల్ బెడ్ రూం ఇస్తానని ప్రగల్భాలు పలికిన కేసిఆర్ అక్కడ అక్కడ కొన్ని ఇచ్చి ప్రజలను మోసంచేశారని ప్రజలు తేరుకోకపోతే కాంగ్రెస్ ను గేలిపించుకోక పోతే రాష్ట్రం సర్వనాశనం అవుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి, ఎ.ఐ.వైప్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పోలోజు లక్ష్మణా చారి, ఏ.ఐ.టి.యు.సి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు హరిసింగ్ నాయక్, అమనగంటి వెంకన్న, హయత్ నగర్ మండల ఎ.ఐ.టి.యు.సి కార్యదర్శి రమావత్ సక్రు, సరిత, సుజాత, వెంకట్, నాగేష్, జానీ, సౌజన్య, భాగ్యమ్మ, ఈశ్వరమ్మ, వసంత, మానస, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీని విద్యా రత్న అవార్డుతో ఘనంగా సత్కారం



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డా. ఎస్. ముజీబ్ హుస్సేనీని ఆల్ ఇండియా ఉలేమా బోర్డు,ఆల్ ఇండియా ఇన్సానీ యత్‌కుఇ కిద్మాత్ సోసైటీలు సంయుక్తంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ నేషనల్ ఏడ్యుకేషన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నాంపల్లి గృహకల్పలోని జిల్లా కార్యాలయంలో డా. ఎస్. ముజీబ్‌హుస్సేనీని విద్యా రత్న అవార్డుతో ఘనంగా సత్కరించి,మెమోంటోను అందజేశారు. అనంతరం డా. ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ తనకు ఉన్నతమైన అవార్డును ప్రధానంచేసి, గౌరవించినందుకు నిర్వాహకులు షేఖ్ అబ్దుల్ రెహమాన్,సామాజీక కార్యకర్త ఖుద్దూస్‌లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. సమాజ సేవకు తన తల్లిదండ్రులు అన్వరున్నీసా బేగం,అసుదుద్దీన్‌ల పేరిట ట్రస్ట్‌ను నెలకొల్పి,సామాజీక సేవలు అందిస్తున్నట్లు ,ఇంకా నిరుపేద పాఠశాల విద్యార్థులకు ప్రతి ఏటా పుస్తకాలు అందజేస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు. ఈ అవార్డు తన మీద మరింత బరువు పెరుగుతుందని,అయినప్పటికి, నిరంతరం తాను సామాజీక సేవలుకూడ అందించేందుకు ఏప్పటికి ముందుంటానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విక్రమ్‌కుమార్,కోశాధికారి జె. బాల్‌రాజ్,నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్‌తోపాటు ప్రభాకర్,మిత్రులు ఉస్మాన్‌అలీ ఉస్మాని,రామకృష్ణారెడ్డి,జిల్లా ఏపిఆర్ఓ మహ్మద్ వహీద్, ముస్తఫా షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## గుడిమల్కాపూర్ డివిజన్‌లో పర్యటించిన బి.ఆర్.ఎస్. కార్వాన్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃబి.ఆర్.ఎస్. కార్వాన్ నియోజకవర్గం ఏమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ సోమవారం గుడిమల్కాపూర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించి, సి.ఎం. కె.సి.ఆర్. ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలనుచూసి త్వరలో జరిగే ఏన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి తనను గెలిపించాలని బి.ఆర్.ఎస్. పార్టీ అభ్యర్థి మిత్ర కృష్ణ స్థానికులను కోరారు. కార్వాన్ నియోజకవర్గంలో డబుల్‌బెడ్ రూమ్‌లను నిర్మించి,అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్‌లను అందజేసి, వారికి నిలువ,నీడ కల్పించిన ఘనతకూడ సి.ఎం. కె.సి.ఆర్.దేనని ఆయన గుర్తు చేశారు. దళిత బంధు,,బి.సి. బంధు,కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్,ఆసరా పింఛన్లు వారి జీవితాల్లో సరికొత్త రికార్డును సృష్టించిన ఘనత కేవలం సి.ఎం. కె.సి.ఆర్.కే దక్కిందన్నారు.

## భోజగుట్ట మురికివాడల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన నాంపల్లి బి.జె.పి. ఎమ్మెల్యే అభ్యర్థి రాహుల్‌చంద్ర



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃబి.జె.పి. నాంపల్లి నియోజకవర్గం ఏమ్మెల్యే అభ్యర్థి రాహుల్‌చంద్ర సోమవారం ఉదయం భోజగుట్టలోని మురికివాడల్లో పర్యటించి, పాదయాత్రచేసి,ఇంటింటికివెళ్ళి త్వరలో జరిగే అసెంబ్లీ ఏన్నికల్లో బి.జె.పి. పార్టీకి ఓటువేసి తనను గెలిపిస్తే, ఈ మురికివాడలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని బి.జె.పి. నాంపల్లి ఏమ్మెల్యే అభ్యర్థి రాహుల్ చంద్ర స్థానిక ప్రజలను అభ్యర్థించారు. నాంపల్లి నియోజకవర్గంలో ప్రధాన పోటీ బి.జె.పి.,మజ్లీస్ పార్టీలమధ్యే ఉందని,బి.జె.పి. పార్టీని గెలిపిస్తేనే హిందూ బస్తీలు,కాలనీలు అన్నింటా అభివృద్ధిలోకి వస్తాయన్నారు. దేశానికి భారత ప్రధాని నరేంద్రమోడి దేశాన్ని శ్రీరామ రక్షగా నిలుస్తూ,దేశ,విదేశాల్లో చెరగనిముద్రను సంపాదించుకుంటున్నారని,బి.ఆర్.ఎస్.పాలనలో అవినీతి,కుటుంబ పాలను పెచ్చరిల్లిపోయిందని,ఈ పాలననుంచి రాష్ట్రాన్ని విముక్తి కల్పించే సత్తా కేవలం బి.జె.పి.పార్టీకే సాధ్యమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి. సీనియర్ నేత దేవర శ్రీనివాస్,గంగాధర్‌తోపాటు పలువురు సీనియర్ నేతలు,మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## గుడిమల్కాపూర్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కార్వాన్ బి.జె.పి. ఎమ్మెల్యే అభ్యర్థి టి. అమర్‌సింగ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃకార్వాన్‌లో మజ్లీస్ పార్టీకి భయం పెరిగిపోవడంవల్లనే, ఆ పార్టీ ఏమ్మెల్యే హిందూ బస్తీల్లో ఏన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారని, కార్వాన్,జియాగూడ ప్రజలు మజ్లీస్ పార్టీ కల్లబొల్లి కబుర్లు నమ్మే స్థితిలో లేవని, ఈసారి కార్వాన్‌లో బి.జె.పి. పార్టీ జెండా ఏగరడం ఖాయమని, నరేంద్ర మోడి పాలనకు స్థానిక ప్రజలందరు ఎంతో ఆకర్షితులై, అసెంబ్లీ ఏన్నికల్లో బి.జె.పి. పార్టీకే ఓటువేసి తనను గెలిస్తారని బి.జె.పి. కార్వాన్ ఏమ్మెల్యే అభ్యర్థి టి. అమర్ సింగ్ కోరారు. సోమవారం టి. అమర్‌సింగ్ ప్రత్యేకంగా పార్టీ నేతలతో,కార్యకర్తలతోకల్సి డివిజన్‌లోని పలు బస్తీల్లో,కాలనీల్లో పర్యటించి,ఇంటింటికివెళ్ళి ఓటర్లనుకల్సి ఈసారి జరిగే ఏన్నికల్లో బి.జె.పి. పార్టీ గుర్తు అయిన కమలం పువ్వు గుర్తుకే ఓటువేసి తనను గెలిపించాలని ఆయన అభ్యర్థించారు.

# 16 ఏళ్లుగా ప్రజలతోనే కలిసి ఉన్నా... కష్టమైనా సుఖమైన వారితోనే నా ప్రయాణం

- సుధీర్‌రెడ్డి మాదిరిగా తాను నీతిమాలిన రాజకీయాలు చేయను...., నిబద్ధత కలిగిన రాజకీయాలు చేస్తా
- తన అవినీతి, అక్రమాలపై మాట్లాడే వారిపై దాడులు చేయించడం సుధీర్ రెడ్డి నైజం
- - ఎల్బీనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి



దిల్ సుఖ్ నగర్, మేజర్ న్యూస్ : చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన పార్టీ అభ్యర్థినైన తనను గెలిపించి, మహిళల మంగళ సూత్రాలు తెంచిన సుధీర్‌రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని ఎల్బీనగర్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి కోరారు. సోమవారం మన్సూరాబాద్, చెతన్యపురి డివిజన్లలో కార్పొరేటర్లు కొప్పుల నర్సింహ్మారెడ్డి, రంగా నర్సింహ్మాగుప్తతో కలసి సామ రంగారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజాసేవ చేయాలనే ధృఎఢ సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చిన తాను గత 16 సంత్సరాలుగా నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకున్నానన్నారు. సుధీర్‌రెడ్డి మాదిరిగా తాను నీతిమాలిన రాజకీయాలు చేయనని, నిబద్ధత కలిగిన రాజకీయాలు చేస్తానన్నారు. తనను విబేధించినవుడు రౌడీషీటర్ అయిన వ్యక్తులు తనను సమర్థిస్తే వునీతులుగా మారతారా అని సామ రంగారెడ్డి ప్రశ్నించారు. సుధీర్‌రెడ్డి తీరును చూస్తే ఊసరవెల్లి సైతం సిగ్గు పడుతుందన్నారు. ఇతరులపై తప్పుడు ప్రచారం చేసే సుధీర్‌రెడ్డి, తన నిజ స్వరూపం గురించి మాట్లాడేతే మాత్రం సహించలేడన్నారు. వరలక్ష్మి వ్రతం రోజు మహిళల వుస్తెల తాళ్లు తెంపించిన దుర్మార్గుడు సుధీర్‌రెడ్డి అన్నారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించిన బీజేపీ కావాలో, మహిళల మంగళ సూత్రాలు తెంచిన సుధీర్‌రెడ్డి కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. తన అవినీతి, అక్రమాలపై మాట్లాడే వారిపై దాడులు చేయించడం, వారిని భయభ్రాంతులకు గురి చేయడం సుధీర్‌రెడ్డి నెజమన్నారు. ఇతర పార్టీల వారిపైనే కాకుండా తన సొంత పార్టీ నాయకులపై కూడా దాడులు చేయించిన ఘనత సుధీర్‌రెడ్డిదన్నారు. ఎల్బీనగర్లో ఇక సుధీర్‌రెడ్డి రౌడీ పాలనకు చరమగీతం పాడి, సుపరిపాలన కొరకు బీజేపీకి ఓటు వేసి గెలిపించడానికి నియోజకవర్గ ప్రజలు సంసిద్ధులై ఉన్నారన్నారు. సుధీర్‌రెడ్డి మేక వన్నె వులి చర్యలను ఎల్బీనగర్ ప్రజలు గమనించారని, ఈ ఎన్నికల్లో అతనికి ఓటుతోనే తగిన బుద్ధి చెబుతారన్నారు. 2018లో సుధీర్‌రెడ్డిని గెలిపించి ఓడిపోయిన ఎల్బీనగర్ ప్రజలు, ఇప్పుడు అతడిని ఓడిరచి తాము గెలవాలనే కసితో ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలను ప్రజలు నమ్మట్లేదన్నారు. కాంగ్రెస్ను గెలిపిస్తే పార్టీ మారకుండా ఉంటారనే గ్యారంటీ లేదన్నారు. ఇక్కడే వుట్టానని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఇన్ని రోజులు ఎల్బీనగర్ ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. 2018లో కాంగ్రెస్ నుంచి గెలిచిన సుధీర్‌రెడ్డి అధికార పార్టీకి అమ్ముడుపోయాడన్నారు. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్కు ఓటు వేస్తే అమ్ముడుపోరనే నమ్మకం లేదన్నారు. సుధీర్‌రెడ్డి, మధు యాస్కిలు ఇద్దరూ ఒక్క తాను ముక్కలే అన్నారు. ఒకవేళ మధు యాస్కి గెలిపిస్తే 2018లో సుధీర్‌రెడ్డి అమ్ముడు పోయిన రేటు కంటే ఎక్కువ రేటుకు అమ్ముడుపోతాడు తప్ప ప్రజల పక్షాన నిలవడన్నారు. అమ్ముడుపోవడమనేది గుణం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మ్యానిఫెస్టోల కంటే బీజేపీ మ్యానిఫెస్టోనే బాగుందనే అభిప్రాయం ప్రజల్లో ఉందన్నారు. బీజేపీ మ్యానిఫెస్టోలో జీహెచ్ఎంసీ పరిధిలో వరదనీరు, డ్రైనేజి వ్యవస్థ ప్రక్షాళనకు ప్రాధాన్యతను ఇచ్చిన విషయాన్ని ఎల్బీనగర్ ప్రజలు గుర్తించాలన్నారు. వరదల వల్ల ఎక్కువ నష్టపోయేది, ఎక్కువ ఇబ్బందులు పడేది ఎల్బీనగర్ ప్రజలేనన్నారు. బీజేపీని గెలిపిస్తే వరదనీరు, డ్రైనేజి సమస్య శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ★ ప్రజల తిరస్కారానికి గురైన తన భజనపరులను వెంట వేసుకుని తిరుగుతూ, ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రొటోకాల్ పాటించకుండా బీజేపీ కార్పొరేటర్లను అవమానించిన తీరును నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల ప్రజలు గమనించారన్నారు. పదవి, అక్రమ ఆస్తులను కాపాడుకోవడానికి అధికార పార్టీలోకి మారి ప్రజాతీర్పును అపహాస్యం చేసిన సుధీర్‌రెడ్డి, బీజేపీ కార్పొరేటర్లను ప్రజాప్రతినిధులుగా గుర్తించకుండా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశాడన్నారు. నియంతలా వ్యవహరిస్తున్న అప్రజాస్వామికవాది అయిన సుధీర్‌రెడ్డికి ఓటుతో బుద్ధి చెప్పి, బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొత్త రవీందర్గౌడ్, నూతి శ్రీనివాస్, కాటం క్రాంతిగౌడ్, అంజన్కుమార్గౌడ్, తడకమళ్ల విజయ్, రాథోడ్, విజయ కాలనీ అధ్యక్షులు భూపతిరెడ్డి, సతీష్గౌడ్, నవీన్, మోహన్రెడ్డి, హరీందర్రెడ్డి, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు. ★మన్సూరాబాద్లో... ★మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డితో కలసి సామ రంగారెడ్డి పాదయాత్ర చేస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మహిళలకు సామ రంగారెడ్డికి మంగళ హారతులతో స్వాగతం పలికారు. ★చెతన్యవురిలో... ★చెతన్యవురి కార్పొరేటర్ రంగా నర్సింహ్మాగుప్తతో కలసి సామ రంగారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ అధికారంలోకి వస్తే రదనీరు, డ్రైనేజి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, కమలం వువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# 'ఓటు విలువ- ప్రాధాన్యత'పై రాష్ట్రవ్యాప్తంగా ఎంపీజె ఆధ్వర్యంలో సభలు... సమావేశాలు

## ఎంపీజె రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్

చార్మినార్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను చైతన్య పరిచే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ తెలిపారు. ఈ క్రమంలోనే 'ఓటు విలువ- ప్రాధాన్యత'పై రాష్ట్రవ్యాప్తంగా సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని ఆయన వెల్లడించారు. ఇటీవల కోరుట్లలో సమావేశం నిర్వహించామన్నారు. ముస్లింలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, సాధారణంగా ఎప్పుడు ఎన్నికలు జరిగినా ముస్లింలు ఓటు వేయటంలో అశ్రద్ధగా వ్యవహరిస్తున్నారని ఇది మంచి పౌరుల లక్షణం కాదన్నారు. ముస్లింల ఈ అశ్రద్ధ కారణంగా వారి పోలింగ్ శాతం 30-40 శాతానికి మించటం లేదని, ఇది బాధాకరమన్నారు. దేశంలో, ముఖ్యంగా హైదరాబాద్ దక్కన్లో ముస్లింలు వందల ఏండ్లు పరిపాలించినా నేడు ముస్లింలలో రాజకీయ చైతన్యం కొరవడం విచారకరమన్నారు. ఈ సందర్భంగా ఎంపిజె తరవున 'ఓటు విలువను




తెలుసుకోండి', 'మా ప్రాధాన్యతలు' వంటి అంశాలపై ప్రచురించబడిన కరపత్రాలను, బ్రోచర్లను ఆవిష్కరించారు. సమావేశంలో సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ నయీమ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీమ్ అల్ హిందీ, ఫైనాన్స్ సెక్రెటరీ అహ్మద్ హమీదుద్దీన్ షకీల్, కార్యనిర్వాహక సభ్యుడు ఇలియాన్ అహ్మదాఖాన్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# శ్రీ శబరి గిరీష మహాపాదయాత్ర సేవాసమితి



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; శ్రీ శబరి గిరీశ మహా పాదయాత్ర సేవా సమితి వారు ప్రకాష్ నగర్ బేగంపేటలోని శ్రీ రామలింగేశ్వర హనుమాన్ దేవాలయం నుండి ప్రారంభమైన శబరిమల మహాపాదయాత్ర 20వ రోజుకు చేరుకుంది. ఈరోజు ఉదయం బూత్గీర్ నుండి బయలుదేరిన స్వాములు గుంజుర్ని చేరుకొని దుబ్బాక సాయికిరణ్, దుబ్బాక నేహా, దుబ్బాక సాయి అషిర్య, దుబ్బాక జమున వారు ఏర్పడిన బిక్షం స్వీకరించారు. ఈరోజు వరకు 534 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి చేశారు. సోములు యాదవ్ గురు స్వామి, బొమ్మర్తి బాబు గురు స్వామి, ఆర్ ఎల్ నాయక్ గురు స్వామి, బాలు గురు స్వామి, నాగరాజు గురు స్వామి, దుబ్బాక సాయికిరణ్, దశరథ్ డాడీ గురు స్వామి, టిల్లు కృాఎష్ణ గురు స్వామి, చింటూ గురు స్వామి, విఘ్నేష్ గురు స్వామి, బబ్లు గౌడ్, ఓం ప్రకాష్ స్వామి, జానకి రామ్ గురు స్వామి, నరేష్ గురు స్వామిలతో పాటు120 మంది స్వాములు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు.

# ఇంజినీరింగ్ విద్యార్థులకు పారిశ్రామిక వ్యవస్థాపకత ఆవశ్యకతపై అవగాహన




నిజాంపేట్ మేజర్ న్యూస్ : స్థానిక బీవీఆర్ఐటీ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో పారిశ్రామిక వ్యవస్థాపకత ఆవశ్యకత గురించి ఇంజనీరింగ్ విద్యార్థులకు సోమవారం అతిథి ఉపన్యాసం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్త అడ్వైజర్ కంసల్టెంట్, అలీప్, వ్యవస్థాపకులు డా జీ లాబ్స్ డా. జహూరుల్లాహ్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులకు పారిశ్రామిక వ్యవస్థాపకతా ఐటీ, ఎలక్ట్రానిక్స్, టెక్నాలజీ మొదలగు రంగాలలో వాటి ఆవశ్యకత కోసం ఇంక్యూబేషన్ సెంటర్ల వినియోగం గురించి వివరించారు. విద్యార్థులు ఉద్యోగాన్వేషణ వైపే కాకుండా ఇంక్యూబేషన్ సెంటర్లను ఉపయోగించుకొని ఉద్యోగాలను సృాఎష్టించే దిశలో కూడా ఆసక్తి చూపిస్తూ వ్యవస్థాపకత రంగంలో రాణించాలని తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులకు ఫండింగ్ సౌకర్యం కూడా లభించే అవకాశాలను వారికి వివరంగా తెలిపారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.వీ.ఎన్ సునీత, ఉపాధ్యాయ సిబ్బంది, కళాశాల సభ్యులు హాజరైనారు. ఈ కార్యక్రమానికి డా. అన్వర్ బాషా పఠాన్, డా. ఎస్. కళ్యాణ్ కోఆర్డినేటర్లు గా వ్యవహరించారు.

# ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

## ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి బీఆర్ఎస్‌లో పెద్ద ఎత్తున చేరిన నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

అబ్దుల్లాపూర్ మెట్, యాచారం మేజర్ న్యూస్ 20 : పెద్ద అంబర్ పెట్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్‌కు అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీ వచ్చుడుఖాయమని ఎమ్మెల్యే మంచిరెడ్డి ఆశాభావం వ్యక్తంచేశాడు సోమవారం సీనియర్ బీఆర్ఎస్ నాయకుడుకంచర్ల చంద్రశేఖర్ రెడ్డి (చింటూ) అధ్యక్షతనసీనియర్ బీఆర్ఎస్ నాయకులు దండెం రాంరెడ్డిఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోనివివిధ మండలాల నుంచి సుమారు 2వేల మందివివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేమంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లోచేరారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి వారికికండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దండెంరాంరెడ్డి బీఆర్ఎస్ లో చేరడంతో పార్టీకి వునర్వైభవం వచ్చిందన్నారు. రాంరెడ్డి చేరికతో నియోజకవర్గంలో బీఆర్ ఎస్ మరింత బలోపేతం అయ్యిందన్నారు. ప్రజలు బీఆర్ ఎస్ వెంటే ఉన్నారని ఎన్నికల్లో భారీ మెజార్టీవస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశాడు. నియోజకవర్గంలో బీఆర్ ఎస్ గెలువుతో కాంగ్రెస్, బీజేపీ నాయకులకు బంగపాటు తప్పదన్నారు. బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని ఆయన పిలువునిచ్చారు. వద్దేపల్లివిద్యావతివిజయేందర్ రెడ్డి, కోటేశ్వరరావు,పరుశురాం, మాజీ కౌన్సిలర్ చెరుకూరిరేణుకజగన్, దేశారం బాలకృాఎష్ణ గౌడ్, దండెంనరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.